
నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 11, ఆగష్టు 2025 16 పేజీలు


## యాదగిరిగుట్టపై భక్తుల రద్దీ


2వ పేజీలో..

యాదగిరిగుట్ట ఆగష్టు 10 ప్రభాతవార్త

రాఖీ పౌర్ణమి మరుసటి రోజు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ శ్రీ నరసింహా స్వామి వారి ఆలయానికి భక్తుల రద్దీ పెరిగింది. ఆదివారం సెలవు రోజు కావడంతో ఆలయ పరిసరాలన్ని భక్తులతో

# భవిష్యత్‌కు.. బాటలు

## పనుల నుండి విముక్తి



- బాల కార్మికుల గుర్తింపుకు బృందాల తనిఖీ
- ఆపరేషన్ స్మైల్, ముస్కాన్ పేరుతో తనిఖీలు
- బడిబాట పట్టేలా అధికారుల చర్యలు

2 లో..

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) :** కుటుంబ పరిస్థితులు అనుకూలించకపోవడం. కడు పేద కుటుంబంలో జన్మించడం. చదువుకోవాలని ఆసక్తి ఉన్నప్పటికీ ముందుకు వెళ్లలేకపోవడం. తరగతి గదుల్లో బంగారు భవిష్యత్తును రూపుదిద్దుకునేలా కృషి చేయాలనుకుంటే అందుకు అనుగుణంగా పరిస్థితులు లేకపోవడం. తప్పని పరిస్థితుల్లో బాల కార్మికులుగా అవతారం ఎత్తాల్సిన పరిస్థితి నెలకొంది. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రభుత్వము చట్టాలను ప్రవేశపెట్టింది. అమలులో ఆశించిన ఫలితాలు రాకపోవడంతో బాల కార్మిక చట్టాలు ప్రయోజనాన్ని ఇవ్వడం లేదు. బడిబాట పట్టాల్సిన విద్యార్థులు బాల కార్మికులుగా అవతారం ఎత్తుతున్నారు. మంచి భవిష్యత్తు కలగాలని ఆశించినప్పటికీ పరిస్థితుల నేపథ్యంలో హోటల్స్ లో, ఇటుకల బట్టిలలో, కిరాణా దుకాణాల లో, చికెన్ షాపుల్లో, వైన్స్ దుకాణాలలో పనులు చేస్తూ కాలం గడుపుతున్న బాల కార్మికులను గుర్తించిన అధికారులు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు నడుం బిగించారు.



# మెరుగైన.. వైద్య సేవలందించాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ. ప్రభాతవార్త .ఆగస్టు 10

ఆదివారం ఆమె ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్యాజువాలిటీ, ఐసీయూ, ఏ ఎం సి యు,సర్జికల్ వార్డు, మెడికల్ వార్డ్, రేడియాలజీ,తదితర విభాగాలను తనిఖీ చేసి డాక్టర్లు, నర్సులతో మాట్లాడి ఆసుపత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవల పై ఆరా తీశారు. ఐసీయూ, రేడియాలజీ, తదితర విభాగాలలో ఎంత మంది పేషెంట్స్ ఉన్నారని? ఐ సి లో


2 లో..


వివరాలు లోపలి పేజీల్లో..

# వైభవంగా.. భోనాల ఉత్సవాలు

## భవిష్యత్తుకు బాటలు

**(మొదటి పేజీ తరువాయి..)**

ఈ నేపథ్యంలో ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ పేరుతో బాల కార్మికులను పనుల నుండి బయట పడవేశారు. ఆపరేషన్ ముస్కాన్ పేరుతో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన మంచి ఫలితాలను ఇచ్చింది. ప్రతి సంవత్సరము ఆపరేషన్ ముస్కాన్ జులై ఒకటి నుంచి 31 వరకు నిర్వహిస్తారు. ఆపరేషన్ స్మైల్ ప్రతి సంవత్సరం జనవరిలో నిర్వహిస్తారు. సూర్యాపేట జిల్లాలో 23 మండలాలు 486 గ్రామాలు ఐదు మున్సిపాలిటీలు ఉన్నాయి. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ లో 2021 నుంచి 2025 వరకు 676 మంది బాల బాలికలను గుర్తించి విముక్తి కల్పించారు. 2025 సంవత్సరంలో ఆపరేషన్ స్మైల్ లో భాగంగా 197 మంది ఆపరేషన్ ముస్కాన్ లో భాగంగా 143 మందిని విముక్తి కల్పించారు. 143 మంది బాలబాలికల్లో తెలంగాణకు చెందిన వారు 76 మంది ఇతర రాష్ట్రాలకు చెందినవారు 67 మంది ఉన్నారు. బాల కార్మిక చట్టం ప్రకారం పిల్లలను పనుల్లో పెట్టుకోకూడదు. పెట్టుకున్నట్లు గుర్తిస్తే అందుకు బాధ్యులైన వారిపై కేసులు కూడా నమోదు చేస్తారు. ఈ క్రమంలోనే జిల్లాలో చిన్నారులను పనుల్లో పెట్టుకున్న 65 మంది పై కేసులు పోలీస్ శాఖ నమోదు చేసింది. కొంతమందిని తల్లిదండ్రుల వద్దకు చేర్చారు. మరికొందరిని సంరక్షణ కేంద్రాల్లో ఉంచి వారి ఆలనా పాలనా చూడటం జరుగుతుంది. బడి ఈడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించారు. గత ఐదు సంవత్సరాల లెక్కలను పరిశీలిస్తే ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో భాగంగా 728 మంది చిన్నారులను విముక్తి కల్పించారు. ఆపరేషన్ ముస్కాన్, స్మైల్ కార్యక్రమాల ద్వారా 1404 మంది బాల బాలికలకు విముక్తి కల్పించినట్లు జిల్లా పోలీసు అధికారులు పేర్కొన్నారు. జిల్లాలో కోదాడ, సూర్యాపేట కేంద్రాలలో రెండు బృందాలు పనిచేస్తున్నాయి. ఎస్సై, కానిస్టేబుల్స్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి, చైల్డ్ లైన్ సిబ్బంది, విద్య, వైద్య ఆరోగ్యశాఖ, కార్మిక శాఖ అధికారులు ఈ బృందంలో సభ్యులుగా ఉన్నారు. ఈ బృందాలు నిరంతరము పరిశీలిస్తూ బాల కార్మికులు ఎక్కడైనా పనిచేస్తున్నట్లు గుర్తిస్తే విముక్తి కల్పించే చర్యలు తీసుకుంటున్నారు. దుకాణాలు, వైన్స్, వివిధ రకాల పరిశ్రమలు, హోటల్స్ లలో బాల బాలికలు పనిచేస్తున్నట్లు గుర్తిస్తే వెంటనే చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098, 100 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని అధికారులు తెలిపారు. వెంటనే అధికారులు పిల్లలు పనిచేసే చోటికి వచ్చి పరిస్థితిని సమీక్షించి విముక్తి కల్పించే చర్యలు తీసుకుంటారు. జిల్లా పోలీస్ శాఖ అధికారులు నిరంతరము తనిఖీలు నిర్వహిస్తున్నారు. బంగారు భవిష్యత్తు కలిగిన బాల బాలికలు పనుల్లో కనిపించటం సరైంది కాదనే ఉద్దేశంతో పోలీస్ శాఖ పకడ్బందీ తనిఖీలు చేస్తుంది. నేడు చిన్నారులు చదువుకునేందుకు ఎన్నో పాఠశాలలు ఉన్నాయి. గురుకుల, కేజీబీవీ, ఆదర్శ పాఠశాలలు ఉన్నాయి. ఆయా పాఠశాలల్లో ప్రభుత్వము అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తుంది. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల్ని పనుల్లో పెట్టకుండా పాఠశాలల్లో చేర్పిస్తే వారి భవిష్యత్తు బాగుంటుంది. ఈ మేరకు అధికారులు కూడా అవగాహన సదస్సులు నిర్వహించి చైతన్య పరుస్తున్నారు. బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించేందుకు పలు కార్యక్రమాలను కూడా చేపడుతున్నారు. ప్రభుత్వం కూడా విద్యార్థుల సంక్షేమానికి రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రారంభిస్తూ వారి భవిష్యత్తుకు తోడ్పడుతూ ఉచిత విద్యను అందిస్తున్నందున ఉపయోగించుకోవాలని అధికారులు కోరుతున్నారు.

## మెరుగైన వైద్య సేవలు అందించాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

ఎన్ని బెడ్లు ఉన్నాయని ?అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులతో ప్రధాన ఆస్పత్రికి వస్తున్న వారి వివరాలను సైతం జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రేడియాలజీ విభాగం ద్వారా రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. రేడియాలజీ విభాగం దూరంగా ఉన్నందున నడవలేని పేషెంట్లకు మొబైల్ ఎక్స్ రే యూనిట్ ద్వారా ఎక్స్ రే తీయించడం జరుగుతుందని, నడవలేని వారిని వీల్ చైర్ మీద రేడియాలజీ కి తీసుకెళ్తున్నట్లు డాక్టర్లు తెలిపారు. అన్ని విభాగాలు పరిశీలించిన తర్వాత మందులు, వైద్య సేవలు, టెస్టులు, ఇతర పరీక్షల పై జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ ప్రధానాస్పత్రిలో అవసరమైన అన్ని వైద్య పరికరాలు, సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. .ప్రత్యేకించి నిరంతర వర్షాల వలన సీజనల్ వ్యాధులతో ఎక్కువమంది ఆసుపత్రికి వస్తున్నారని, వారందరికీ తగిన వైద్య చికిత్సలు అందించేలా డాక్టర్లు ,సిబ్బంది, నర్సులు అందుబాటులో ఉండాలని, మందులు ఇతర ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాల్సిందిగా ఆమె ఆదేశాలు జారీ చేశారు. అలాగే పరీక్షల నిర్వహణలో సైతం ఎలాంటి నిర్లక్ష్యం,ఇబ్బంది లేకుండా రోగులకు అవసరమైన అన్ని పరీక్షలు నిర్వహించాలని చెప్పారు. డిప్యూటీ సూపరింటిండెంట్ డాక్టర్ శ్రీకాంత్ వర్మ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఈశ్వర్ ,ఆర్ ఎం ఓ కిరణ్ కుమార్, టి ఎస్ ఎం ఐడిసి రాజశేఖర్, జితేందర్, తదితరులు ఉన్నారు .

## అనంతాద్రి రోడ్డులో అంగడి

### -అంగడితో ఇబ్బందులు ఎదుర్కొంటున్న భక్తులు

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:** మహబూబాబాద్ మున్సిపాలిటీలో అనంతాద్రికి వెళ్లే రోడ్డు కురవి గేట్ సమీపంలో అంగడితో ప్రయాణికులు, భక్తులు, హైమాగార్డెన్ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వివరాల్లోకి వెళితే ప్రతి ఆదివారం జరిగే సంత వలన ఎవరికి ఇబ్బంది కలుగొద్దనే ఉద్దేశ్యంతో పక్కనే ఉన్న ఎక్సైజ్ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేశారు. కొన్ని సంవత్సరాల నుండి అక్కడే సంత జరుగడంతో ఎవరికి ఎటువంటి ఇబ్బందులు కలుగలేదు. ఇటీవల మళ్లీ అంగడిని కురవి గేట్ సమీపంలోని ఫ్లైవర్ బ్రిడ్జి కింద రోడ్డుపై ఏర్పాటు చేయడంతో





అనంతాద్రి ఆలయానికి వెళ్లే భక్తులకు, హైమాగార్డెన్ కు వెళ్లే ప్రజలకు, రైల్వేట్రాక్ నుండి ట్రాక్ అవతల వైపుకు వెళ్లే వారికి, ఇటు జిల్లాకేంద్రానికి వచ్చే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. గతంలో ఎలా జరిగిందో ఇప్పుడు కూడా అదేవిధంగా అంగడిని అక్కడకు మార్చి ఎవరికి ఇబ్బందులు కలుగకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

**-నవయుగ యూత్ అధ్యక్షులు వంకాయలపాటి లెనిన్**

ఫ్లైవర్ కింద ఏర్పాటు చేసిన అంగడితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నామని లెనిన్ ఆరోపించారు. గతంలో ఉన్న పాత స్థలంలోకి అంగడిని మార్చాలని కోరారు. మేము నివాసం ఉంటున్న హైమాగార్డెన్ కు వెళ్లాలంటే అంగడిని దాటుకొని వెళ్లాలని దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొ వల్సి వస్తుందన్నారు. చిన్నపిల్లలు, మహిళలు అంగడిని దాటుకొని రావాలంటే నరకయా తన అనుభవిస్తున్నారన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అంగడిని మార్చేవిధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## ఘనంగా మార్కెట్ కమిటి చైర్మన్ పుట్టినరోజు వేడుకలు

**నెక్కొండ, ఆగష్టు 10, ప్రభాతవార్త**

మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ డిసిసి ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్ నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐదునూరి సాయికృష్ణ నర్సంపేట కోర్టు ఏ జి పి అడ్వకేట్ బండి శివకుమార్ రామలయ

కమిటీ చైర్మన్ కొమ్మరెడ్డి సుధాకర్ రెడ్డి మండల ఉపాధ్యక్షులు గరికపాటి హన్మంత్ రావు పోలిశెట్టి బాను మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లు ఆవుల శ్రీనివాస్ లావుడ్యా తిరుమల్ మాదటి శ్రీనివాస్ కోశాధికారి కొల్లి సుబ్బారెడ్డి మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు తాటిపత్రి నాగేంద్రమ్మ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్ మార్కెట్ డైరెక్టర్ లు రావుల మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు



## యాదగిరిగుట్టపై భక్తుల రద్దీ

**(మొదటి పేజీ తరువాయి..)**

కిటకిటలాడుతున్నాయి. ఆలయ పరిసరాలు ఎటుచూసినా భక్తులే దర్శనమిచ్చారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దర్శనానికి క్యూలైన్లో భక్తులు బారులు తీరారు. ఆలయంలో అభిషేక పూజలు, నిత్య కల్యాణాల్లో భక్తులు పాల్గొన్నారు. స్వామివారి ఉచిత దర్శనానికి 2 గంటల సమయం, ప్రత్యేక ప్రవేశ దర్శనానికి గంట సమయం పడుతుంది

## బంజారాల సంస్కృతికి ప్రతీక తీజ్

### -మాజీ ఎంపీ సీతారాం నాయక్

**నర్సంపేట, ఆగష్టు 10, ప్రభాతవార్త**



బంజారాల సంస్కృతికి ప్రతీకగా తీజ్ పండుగ నిలుస్తుందని మాజీ ఎంపీ సీతారాం నాయక్ అన్నారు. ఆదివారం నర్సంపేటలో తీజ్ ఉత్సాహోల్లో పాల్గొని మాట్లాడుతూ తీజ్ పండుగ – విశిష్ట తతీజ్ అంటే హరియాలి, పచ్చదనం, నిండుదనం, అష్టైశ్వర్యాలకు మూలం, శుభాలకు శుభసూచకం అని అర్థం. శివపార్వతుల పౌరాణిక గాథతో ఈ పండుగకు నాంది. నేపాల్ తో పాటు ఉత్తరభారతదేశంలో కొన్ని ప్రాంతాలలో నిర్వహించ బడుతున్న ఈ తీజ్ పండుగను దక్షిణ భారతదేశంలో కేవలం ఒక ప్రత్యేక గిరిజన తెగకు చెందిన లంబాడీలుగా పిలువబడుతున్న బంజారా లు ముఖ్యంగా శ్రావణ మాసంలో భక్తిశ్రద్ధలతో తొమ్మిది రోజులు బుట్టలల్లో గోధుమను పెంచి నిమజ్జనం చేస్తారు. సాంస్కృతిక ప్రాధాన్యం తీజ్ పండుగ బంజారాల ప్రకృతి పూజా భావనకు, సాంస్కృతిక ఐక్యతకు ప్రతీక. గోధుమలు ఎంత పచ్చగా పెరిగితే, సమాజం అంత సుభిక్షం ఉంటుందని విశ్వాసం. ఈ వ్రతం చేసిన యువతులు, వ్రత ప్రభావంతో పార్వతీ దేవి శివుని భర్తగా పొందినట్లు భవిష్యత్తులో సద్గుణసంపన్నుడైన భర్త లభించాలని కోరుకుంటారు. యాంత్రిక యుగంలో తాండాలు విడిచి పట్టణాల్లో స్థిరపడుతున్నా, తీజ్ పండుగను ఎక్కడున్నా జరుపుకోవడం బంజారా జాతి గర్వకారణం. పూర్వీకులను , తమకుల దైవాలను స్మరించుకోవడం, భాషసంస్కృతిని కాపాడుకోవడం మనందరి బాధ్యత. భాష, సంస్కృతి, సంప్రదాయం నశిస్తే జాతి నశించినట్టే. తెలంగాణలోని బలమైనటువంటి లంబాడి సామాజిక వర్గం, ఈ రాష్ట్ర జనాభాలో ఏడు శాతంగా ఉన్నారు, కానీ వారి ఆధ్యాత్మిక గురువును , మీరు యోధులను, వారి ఏకైక ప్రకృతి పరమైన తీజ్ పండుగను అధికా రికంగా గుర్తించాలని అనేక సంవత్సరాలుగా లంబాడి సమాజం ప్రభుత్వా లను కోరుతున్న పట్టించుకోవడం లేదు. లంబాడీల ఓట్లతో ప్రభుత్వంలోనికి వచ్చామని ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు బంజారాల ఆధ్యాత్మిక గురువులు, వీర యోధులు, తీజ్ పండుగను అధికారికంగా గుర్తించాలని కోరుతున్నాము. ఈ సమావేశంలో డాక్టర్ ఉదయ్ సింగ్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్, అంగో త్ భద్రయ్య నాయక్ శ్యామ్ సింగ్, అమ్రూ నాయక్ వీరా సింగ్ నాయక్ సుభాష్ నాయక్ స్వామి నాయక్ ఫుల్ సింగ్ నాయక్ భద్రు నాయక్ రాములు నాయక్ వీరన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్య ద్వారా నిరక్షరాస్యతను అంతం చేయాలి

## మంత్రి సీతక్క.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** తాడ్వాయి మండలం మండలతోగులో నూతనంగా నిర్మించిన పాఠశాలను ఆదివారం రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి ,గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గుత్తికోయ గూడాలలో చిన్నారులకు విద్య అందించాలని ప్రభుత్వ పాఠశాలలు మోలిక సదు పాయాల కల్పనకు ప్రభుత్వం ఆలోచిస్తుందని, ఈ ప్రాంతం అభయారణ్యంలో ఉండడం ద్వారా అనుమతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఈ క్రమంలో ఈ



ప్రాంతంలోని పిల్లలకు విద్యను అందించాలనే సంకల్పంతో పీపుల్ హెల్పింగ్ సెంటర్ ఎన్జిఓ సంతోష్ 2020 కరోనా నుంచి ఈ ప్రాంతంలో మాతో కలిసి సేవలను అందిస్తున్నాడని, చక్రవర్తి హాస్పిటల్ యాజమాన్యం గతం సంవత్సరంలో తక్కలపాడులో స్కూల్ నిర్మించారని, ఈ రోజు ఇక్కడ ప్రారంభించు కోవడం సంతోషంగా ఉందని, సహకరించడం చాలా అభినందనీయమని పేర్కొన్నారు. విద్య అందరి ప్రాథమిక హక్కు అని, గిరిజన ప్రాంతాలలో స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో మోలిక వసతులు కల్పిస్తూ, విద్యను అందించడం జరుగుతుందని అన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మంత్రి, కలెక్టర్ భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రవిందర్, చక్రవర్తి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా. తరుణ్ రెడ్డి, మండల అధికారులు, ఎన్జిఓ సంతోష్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలకే ప్రాధాన్యత

### ఘణనీయంగా పెరుగుతున్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు

### ప్రభుత్వ పాఠశాలల వైపు మొగ్గు చూపుతున్న తల్లిదండ్రులు

**గోవిందరావుపేట ప్రభాతవార్త** చల్వాయి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకే విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు మొగ్గు చూపుతున్నారని, విద్యాస్థాయిని ప్రతిబింబించేలా ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలలో కొత్త గా చేరిన విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని ప్రధానోపాధ్యాయులు హాట్కర్ సమ్మయ్య అన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, ప్రాథమిక పాఠశాలలో 60 మంది విద్యార్థులు కొత్తగా అడ్మిషన్ తీసుకున్నారని, ఈ పాఠశా లలో మొత్తం విద్యార్థిని, విద్యార్థుల సంఖ్య (140) చేరిందని, ప్రాథ మిక పాఠశాల చల్వాయి కృతిమ మేధాసాంకేతిక విద్య(ఏ. వన్.) అందించడం జరుగుతుంది .ప్రస్తుతం ములుగు జిల్లాలో ఐదు పాఠశాలలు మాత్రమే అందుబాటులో ఉందని, ఈ సంవత్సరం మన పాఠశాలలో కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రారంభం చేయబడింది . నిష్ణాతులైన ఉపాధ్యాయులచే ప్రత్యేక శ్రద్ధతో బోధన ప్రాథమిక పాఠశాలలో జరుగుచున్నది నాణ్యత మైన బోధన వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధతో కృత్యాదార బోధన జరుగుతున్నది. దిశా ఎడ్యుకేషన్ సొసైటీ చెన్నై వారి సహకారంతో ప్రత్యేక



ఇంగ్లీష్ లెర్న్ టు రీడ్ ప్రోగ్రాం జరుగుచున్నది .మా పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రుల మాపై నమ్మకాలతో విద్యార్థులు ఇంకా నూతన అడ్మిషన్ జరుగు తున్నది జరుగుతున్నాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు హట్కర్ సమ్మయ్య అన్నారు. .రేండ్ల ప్రవల్లిక ఎం. పి. పి. ఎస్. వెంగళరావుపేట వెంకటా పురం మండలం. ఎస్. జి.టి. టీచరుగా పనిచేస్తున్నారు . వారి భర్త పోలీస్ డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్నారు . ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులు వారి పిల్లల్ని చల్వాయి ప్రాథమిక పాఠశాల చేర్పించారని, ప్రభుత్వ పాఠశాలలో చదివించడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు సమ్మయ్య అన్నారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయ బృందం వాసుదేవరెడ్డి , మాధవి లత, సంజీవరాణి , వీరబోయిన పావని ,కే .సరిత పాల్గొన్నారు .

# మేడారం పనులను గాలికొదిలిన అధికారులు,,?

### మంజూరైన ఏపనికూడ సగమే చేయడం,,
### సమీక్షలతోనె కాలయాపన కార్యరూపం లేదనే ఆరోపన,
### గందరగోలంగా గద్దెల అభివృ ద్ధి పనులు కాగితాలపైనే,,



**మేడారం ప్రభాతవార్త ఆగస్టు 10)** ఆసికా ఖండంలోనే అదిపెద్దదిగా మేడారం పేరుగాంచింది, కాని అధికారులు మాత్రం చేపట్టేపనులను కార్యరూపంలోకి తేలేక పోతున్నారనె ఆరోపనలు వస్తున్నాయి. వచ్చే ఏడాది జనవరిలో మహ జాతర నిర్వహన అని ఆరునెలల ముందే తేదీలు వెల్లడించిన విషయం తెల్సిందే. కాని ప్రభుత్యం కూడా ఈసారిజాతరకు శాశ్వతపనులు చేపట్టాలని చర్యలు చేపట్టింది. మహజాతర సమీపిస్తుంది. భక్తులరద్దీపెరుగుతుంది. ఆదివారం అయితె భక్తులు పోటెత్తిపోయారు. తాగునీరు, పారిశుధ్యపనులు చేపట్టక పోవడం నిర్లక్షానికి నిదర్సనంగా ఉందంటున్నారు. ఇదిలా ఉండగా క్యూలైన్ పైరేకుల ఏర్పాటు ఒకవైపున పూర్తయినాయి పునాదుల్లో మట్టిపోయలేదు, కాంక్రీట్ కూడచేయలేదు. కళ్యాణమండపం పైపున చేపట్టే క్యూలైన్లపైన రేకులు వేసెపనులు ఇంకాప్రారంభమె కాలేదు. రూ 3,కోట్ల 8 లక్షల రూపాయలను ప్రభుత్వం మంజూరిచేశారు, మరొక కొత్తరూపంలోకి గద్దెల అభివృద్ధి పనులు తెరపైకి వచ్చింది, ఇప్పటికి రెండుదపాలుగా సమీక్షలు జరిపారు అధికారులు కార్యరూపానికి తేలేదు. గాలికివదిలేసినట్లుగా ఉందంటున్నారు. ఇంగ్లీష్ మీడియం పాఠశాలవెనుక నుంచి చేపట్టె వనంరోడ్డుకు నిదులు కూడమంజూరిచేశారు. ఎప్పుడొ పూర్తికావలసి ఉంది కాని ఎవరినిర్లక్షమో రోడ్డుపనులు గాలిలో ఊగిసలాడుతున్నాయి. గద్దెల అభివృద్ధికూడ గాలిలొ దీపంవలెనె అయినట్లుం దంటున్నారు, కాగితాలపైనె లెక్కలు అవుతున్నయనెది జగమెరిగిన సత్యంగా మిగిలింది. ఇప్పటికైనా పనులు కార్యరూపంలోకి వచ్చేనా? అనేది ప్రశ్నార్ధకంగా మిగిలింది, ఏశాఖ అదికారులుగాని జాతర మూడురోజులు ఉందనగానె పనులు తు ,తూ మంత్రంగా చేసిచేతులు దులుపుకోవడం పరిపాటుగా మారిందనె ఆరోపనలు వెలువెత్తు తున్నాయి. ఇప్పుడుకూడ అదేవిదంగా ఉన్నారని విమర్సలు వస్తున్నాయి.

## పుస్తకావిష్కరణలో పాల్గొన్న చత్రపతి

చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి పట్టణానికి చెందిన ప్రముఖ సినిమా పాటల రచయిత పుస్తక రచయిత తెలుగు భాష పండిత సంక్షేమ సంఘం రాష్ట్ర ఉప అధ్యక్షులు తాళ్ల పెల్లి చత్రపతి శ్రీనివాస్ హైదరాబాదులో నిర్వహించిన సింధూర్ ఆపరేషన్ పుస్తకావిష్కరణలు పాల్గొని తన భావనలను వినిపించారు. ఈ మేరకు పి వీ సాహిత్య పీఠం శరత్ సాహితి కల సాహితిఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన పుస్తకావిష్కరణలో ఆయన పాల్గొని మాట్లాడారు డాక్టర్ సబ్బాని లక్ష్మీ నారాయణ సంపాదకత్వంలో వెలువడిన ఆపరేషన్ సింధూర్ కవిత సంకలనం ఆవిష్కరణ చేసి కవితల గొప్పతనాన్ని చాటి చెప్పారు

# నేరాలు-దారుణాలు

## గుండె పోటుతో ప్రధానోపాధ్యాయుని మృతి

*చింతపల్లి ఆగస్టు 10ప్రభాత వార్త :*



గుండె పోటుతో ప్రధానోపాధ్యాయుడు మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని మల్లారెడ్డి పల్లి ప్రాథమిక పాఠశాలలో ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు గా విధులు నిర్వహిస్తున్న యాదగిరి ( 59) హైదరాబాద్ మన్నెగూడ లో తన నివాసంలో మధ్యాహ్న సమయంలో నిద్రిస్తుండగా ఒక్కసారి గుండె పోటుకు గురికావడంతో ఆసుపత్రి కి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మరణించాడు.. మృతి వార్త తెలుసుకున్న వివిధ ఉపాధ్యాయు సంఘ నాయకులు, ఎంఈఓ అంజయ్య, పాఠశాల ఉపాధ్యాయులు కోట్ల యాదగిరి, ముసుగు ఆనంద్ బాబు, ఒడుగు ప్రకాష్, ఆయన మృత దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి సంతాపం తెలియ చేశారు.. సుమారు గత 10సంవత్సరాలుగా గా చింతపల్లి మండలంలో ఉపాధ్యాయునిగ విధులు నిర్వహహించారు. మృతునికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు వున్నారు. సహోచర ఉపాధ్యాయుడు గుండెపోటుతో మరణించడం తమను వేదనకు గురి చేసిందని ఉపాధ్యాయులు తెలిపారు.

## అనుమానస్పద స్థితిలో వివాహిత మృతి

*పాలకవీడు ఆగస్టు 10ప్రభాత వార్త :*



అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి చెందిన సంఘటన పాలకవీడు మండలంలోని రావి పహాడ్ గ్రామంలో శనివారం రాత్రి జరిగింది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రవి పహాడ్ గ్రామంలో బట్టాకళాశ్రీ (20) ఇంట్లో తన భర్తతో పాటు 7 నెలల పాపతో తో కలిసి నిద్రిస్తుండగా గుండెపోటు రావడంతో ఆసుపత్రికి తీసుకువెళ్లేసరికి మృతి చెందిందని భర్త పవన్ తన మామ శేషగిరిరావుకు ఫోన్ చేసి చెప్పాడు. అయితే శేషగిరిరావు వచ్చి చూసే సరికి మృతి చెందిన కళాశ్రీ మెడ భాగంతోపాటు శరీరంపై గాయాలు ఉండడంతో తన కూతుర్ ని గత కొంతకాలంగా భర్త పవన్ అత్త మామ ఉమా హనుమంతు ఆడపడుచు ప్రియ వేధిస్తున్నారని కొట్టి ఫ్యాన్ ఉరివేసి చంపారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. జాన్ పహాడ్ గ్రామానికి చెందిన కళాశ్రీ కు రవి పహాడ్ గ్రామానికి చెందిన బట్టా పవన్ ను ప్రేమించి పెద్దలను ఒప్పించి 18 నెలల క్రితం వివాహం చేసుకున్నారు. వీరికి ఏడు నెలల పాప కూడా ఉంది. అయితే గత కొంతకాలంగా భర్త భార్యకు మధ్య మనస్పర్థలు వచ్చాయని తరచూ వీరు మధ్య గొడవలు జరుగుతున్నట్లు సమాచారం. కళాశ్రీ తండ్రి శేషగిరిరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని హుజూర్నగర్ ఏరియా హాస్పిటల్ త్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించిదర్యాప్తు చేస్తున్నట్లు పాలకవీడు ఎస్ఐ ఆర్ కోటేష్ తెలిపారు. సంఘటన స్థలాన్ని ఆదివారం సాయంత్రం కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి పరిశీలించా

## చట్టసభల్లో బీసీ లకు సరైన ప్రాతినిధ్యం కల్పించాలి

### ఓబీసీ పోరుబాట పుస్తక సమీక్ష లో వక్తలు

**చొప్పదండి: ప్రభాత వార్త,** సీఎం బీసీ లకు జనాభా ప్రాతిపదికన చట్ట సభల్లో సరైన ప్రాతినిధ్యం కల్పించాలనీ పలువురు వక్తలు కోరారు. చొప్పదండి పట్టణంలోని గీర్వాణి ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలో నిర్వహించిన సమావేశం లో పాల్గొని మాట్లాడారు.. బీసీ లు అందరూ ఐకమత్యం తో కలిసి మెలసి ఉండి రాజ్యాధికారం సాధించాలని కోరారు. ఓబీసీ ల ఐక్యత కోసమే సీనియర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి ఓబీసీ పోరుబాట అనే పుస్తకాన్ని రాశారని అన్నారు. ఓబీసీ లు అన్ని రంగాల్లో రాణించాలని ఇందుకు ప్రతి ఒక్కరూ సమాయత్తం కావాలని సూచిం చారు. అనంతరం ఓబీసీ ల పోరుబాట పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు చిలుక రవీందర్, వాసల రమేష్, తౌటు మురళీ, మాజీ జడ్పీటీసీ సభ్యులు సాంబయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఎలిగేటి తిరుపతి, నాయకులు మునిగల సుధాకర్, ఎన్నం మనోహర్, నాగభూషణం, రాజేశం, కృష్ణ పాల్గొన్నారు

## పద్మ ఆశయ సాధన కోసం పునరంకితం అవుదాం : సత్యం




*చిలుకూరు ఆగస్టు 10 ప్రభాతవార్త*

త్తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు. స్వాతంత్ర్య సమరయోధురాలు దొడ్డ పద్మ ఆశయ సాధన కోసం పునరంకితం కావాలని సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. సోమవారం మండల కేంద్రంలో జరిగిన దొడ్డ పద్మ సంతాప సభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దొడ్డ పద్మ సమాజం పట్ల సానుకూలత దృకృథం ఉన్న వ్యక్తి అని ఆమె జీవితం చరిత్ర అని ప్రజా పోరాటంతోనే ఆమె జీవితం ముడిపడిందని అన్నారు. మహిళలు బయటకు రాని రోజుల్లోనే సాయుధ పోరాటంలో ఆమె పాల్గొనడం చరిత్రత్మకం అని సమాజంలో అందరూ సమానంగా బ్రతకాలి అనే సోషలిజం సిద్ధాంతం నమ్మిన వ్యక్తి దొడ్డ పద్మ అన్నారు. ఆమె ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా దొడ్డ నరసయ్య విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు డాక్టర్ జాస్తి సుబ్బారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్న చంద్రశేఖర్ డాక్టర్ అందే సత్యం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఒక్క వంతుల కోటేశ్వరరావు ముత్తవరపు పాండురంగారావు మేకల శ్రీనివాస్ గుండు వెంకటేశ్వర్లు దేవారం మల్లేశ్వరి చేపూరి కొండల్ షేకు సాయిబెల్లి చిలువేరు ఆంజనే నంద్యాల రామిరెడ్డి సుల్తాని వెంకటేశ్వర్లు శ్రీరాపురపు శ్రీనివాస్ బాలే బోయిన రాంబాబు మాదారపు కొండల్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాలు



*అనంతగిరి ఆగస్టు 10 ప్రభాత వార్త:*

తెలంగాణ జీవన విధానం,సంస్కృతి సాంప్రదాయాలకు బోనాలు ప్రతీకగా నిలుస్తాయని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు.ఆదివారం మండల పరిధిలోని చనుపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించిన బోనాల ఉత్సవాలకు ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఖాంక్షి చారు.మండల ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ సంస్కృతి బోనాల ఉత్సవ వైభవాన్నీ నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాసరెడ్డి,మాజీ సర్పంచ్ కుమ్మరి గురవయ్య,గ్రామ శాఖ అధ్యక్షుడు ముసుకు మధుసూదన్ రెడ్డి,నాయకులు ఖాశీ గౌడ్,రామకోటయ్య,తంగెళ్ళ శోభన బాబు,పరుశురాం పాల్గొన్నారు.

## నెల నెలా ఉచిత వైద్య శిబిరం విజయవంతం

*నేలకొండ4పల్లి ఆగస్టు 10 ప్రభాతవార్త*

:సిపియం పార్టీ సీనియర్ నాయకులు అమరజీవి నూతక్కి గంగాధరరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నేలకొండపల్లి లోని సిపియం పార్టీ కార్యాలయం నందు జరిగిన 32వ నెల నెలా వైద్య శిబిరం సంపూర్ణంగా విజయవంతమైంది. ఈ వైద్య శిబిరంలో 102 మంది రోగులకు డాక్టర్లు వైద్య సేవలు అందించారు. వైద్య శిబిరంలో షుగర్, బీపీతో పాటు ఇతర సాధారణ జబ్బులకు డాక్టర్లు పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు. శరత్ మాక్సి విజన్ ఖమ్మం వారిచే 26 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. బీపీ, షుగర్ వ్యాధులకు గాను నెలకు సరిపడా మందులను కేవలం రూ.100 లకే అందించారు. ఎన్టీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు మాట్లాడుతూ వైద్య శిభిరానికి ప్రతి నెల ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందన్నారు.

## బోనాల పండుగ

*నడిగూడెం, ఆగస్టు 10, ప్రభాతవార్త:*

మండలంలోని సిరిపురం గ్రామంలో ఆదివారం బోనాల పండుగ ఘనంగా భక్తిశ్రద్ధలతో శ్రద్ధలతో జరుపుకున్నారు. కుండలను ఆకర్షణీయంగా అలంకరించి బోనాలను నెత్తిపై పెట్టుకుని గ్రామ వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ముత్యాలమ్మ గుడి వద్దకు చేరుకుని మొక్కులు తీర్చుకున్నారు. వర్షాలు బాగా కురవాలని పంటలు మంచిగా పండాలని ప్రార్థించారు. కోరిన కోరికలు వేరాలని వేడుకున్నారు.

## శుభకార్యాలకు హాజరైన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



*మునగాల ఆగస్టు 10 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని నూతన గృహప్రవేశ, పుట్టినరోజు వేడుకలకు కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి హాజరైయ్యారు. గ్రామానికి చెందిన నారగాని. కృష్ణ నూతన గృహ ప్రవేశం, సిరికొండ నవీన్ కుమారుడి మొదటి పుట్టినరోజు సందర్భంగా వేడుకలు హాజరై వారిని ఆశీర్వదించారు. నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరు సుఖశాంతులతో ఉండాలని కోదాడ నియోజకవర్గ అభివృద్ధి కి తన వంతు కృషి అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు నల్లపాటి.శ్రీనివాస్, కాసర్ల కోటేశ్వరరావు, ఉప్పుల. జానకి రెడ్డి, ఎలక నరేందర్ రెడ్డి, కాసర్ల. శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి.

*కోదాడ, ఆగస్టు 10, ప్రభాతవార్త:*

యువత తాము ఎంచుకున్న క్రీడలలో రాణించి జాతీయస్థాయిలో కోదాడ ప్రాంతానికి పేరు తీసుకురావాలని కోదాడ బార్ అసోసియేషన్



అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ది కోదాడ వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి ఇన్విటేషన్ వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. యువకులు తమకు నచ్చిన క్రీడలలో నైపుణ్యం సాధించి కోదాడ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలన్నారు చెడు వ్యసనాలకు లోను కాకుండా, పట్టుదలతో కృషి చేసి క్రీడా నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్, దాతలు వేనేపల్లి శ్రీనివాసరావు, మహేంద్ర కుమార, రెవెన్యూ అధికారి జానకిరామ్ రెడ్డి, అధ్యాపకులు మంద శ్రీనివాసరావు, ఈదుల కృష్ణయ్య, ఎక్సైజ్ అధికారి ఎండి ఖలీల్ భాయ్, పిడి విశ్వజ్ఞచారి, జాతీయ వాలిబాల్ క్రీడాకారులు పంది కళ్యాణ్, పిడి వాలీబాల్ క్రీడాకారు లు సతీష్ గోపి క్రీడాకారులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం.

*కోదాడ, ఆగస్టు 10, ప్రభాతవార్త:*

ప్రతిభ కలిగి పేదరికంలో ఉన్న నిరుపేద విద్యార్థులకు కాకతీయ సేవాసమితి ఆధ్వర్యంలో సహకారం అందించి అండగా ఉంటామని కాకతీయ సేవా సమితి సభ్యులు తెలిపారు. ఆదివారం బైపాస్ రోడ్ లో నూతనంగా నిర్మిస్తున్న కళ్యాణ మండపం వద్ద నిరుపేద కుటుంబాలకు, సమాజంలో వెనుకబడిన వర్గాలకు, కుల మతాలకు అతీతంగా ప్రతిభ కలిగి ఉన్నత విద్యను అభ్యసిస్తున్న 16 మంది విద్యార్థులకు మాజీ మంత్రి వీరేపల్లి లక్ష్మీనారాయణ ధర్మపత్ని వీరేపల్లి సత్యవతి స్మారకార్థం 3 లక్షల 30 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి మాట్లాడారు. కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో కులాలకు,మతాలకు అతీతంగా సమాజంలో అట్టడుగు వర్గాల ప్రజలను ఆదుకునేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తున్నామన్నారు. గతంలో కూడా ఎంతోమందికి తమ సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్థికంగా సహకారం అందించామన్నారు. సహకారాన్ని సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత స్థానానికి ఎదిగి ఇతరులకు సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పెదనాటి వెంకటేశ్వరరావు, కార్యదర్శి వేమూరి సురేష్, రావెళ్ల సీతారామయ్య, వీరేపల్లి సుబ్బారావు, డాక్టర్ జాస్తి సుబ్బారావు, ముత్తవరపు పాండురంగారావు, రామారావు, గంట సత్యనారాయణ, కొత్త బ్రహ్మయ్య, వీరేపల్లి నాగేశ్వరరావు, కొత్త రాంబాబు, తమ్మినేని భ్రమరాంబ, కాకర్ల వెంకటేశ్వరరావు, బొల్లు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.




## సీజనల్ వ్యాధులపై అవగాహన

*నడిగూడెం, ఆగస్టు 10 ప్రభాతవార్త;*

వర్షాలు కురుస్తుండడంతో మండలంలోని వివిధ గ్రామాలలో త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది సీజనల్ వ్యాధులపై అవగాహన కలిగిస్తున్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచిస్తున్నారు. విద్యాసంస్థల్లో, రెసిడెన్షియల్ పాఠశాలల్లో సమావేశాలు నిర్వహించి ఉపాధ్యాయులకు, విద్యార్థులకు పలు సూచనలు ఇస్తున్నారు. ఆరోగ్య విషయంలో జాగ్రత్త తీసుకోవాలని సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నందున నివారణ చర్యలను వివరించారు. మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని గుంటలో నీరు ఉంటే తొలగించి పరిసరాలను శుభ్రపరుచుకోవాలని సూచిస్తున్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా చూసుకోవాలని దోమ కాటుకు జ్వరాలు వచ్చే అవకాశం ఉన్నందున జాగ్రత్త పడాలని వైద్యాధికారులు, సిబ్బంది పేర్కొన్నారు. గ్రామాల్లో వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారు. శిబిరాల ద్వారా పలు సూచనలు సలహాలు ఇస్తున్నారు. మురుగు కాలువల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లే విధంగా గ్రామపంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టారు. వర్షాలకు బావుల్లో, బోర్లలో కొత్తనీరు చేరడంతో బ్లీచింగ్ పౌడర్ చల్లుతున్నారు. అదేవిధంగా గ్రామాల్లో మంచినీటి ట్యాంకుల్లో కూడా బ్లీచింగ్ పౌడర్ చల్లి నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకుంటున్నారు. సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్నారు.

## దరఖాస్తులు చేసుకోవాలి

*నడిగూడెం, ఆగస్టు 10, ప్రభాతవార్త:*

కొత్తగా పట్టాదా రు పాసుపుస్తకాలు పొంది నేటి వరకు రైతు బీమాకు దరఖాస్తు చేసుకొని రైతులు ఈనెల 13 లోపు దరఖాస్తులు అందజేయాలని మండల వ్యవసాయ శాఖ అధికారి రాయపు దేవప్రసాద్ తెలిపారు. మండలంలో కొత్తగా పట్టాదార్ పాస్ పుస్తకాలను పొందిన రైతులు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు, జిరాక్సులతో గ్రామ విస్తరణ అధికారులను సంప్రదించాలన్నారు. 1966 నుంచి 2007 మధ్యలో జన్మించిన రైతులు రైతు బీమాకు అర్హులని తెలిపారు.

### నేటి నుంచి నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ

*నడిగూడెం, ఆగస్టు 10, ప్రభాతవార్త:*

నేటి నుంచి మండలంలో నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేసేందుకు త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది చర్యలు చేపట్టింది. ఈ మేరకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఒకటి నుంచి 19 సంవత్సరాలు వయసు కలిగిన వారందరికీ ఈ మాత్రలను పంపిణీ చేయనున్నారు. రాష్ట్రంలోని అన్ని అంగన్వాడి కేంద్రాలలో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు కాలేజీల్లో మాత్రలను పంపిణీ చేస్తారు. చిన్నారుల పేగుల్లో ఉండే నులిపురుగులను నివారించి రక్తహీనతను అధిగమించేందుకు రోగనిరోధక శక్తి పెంపొందించేందుకు ఈ మాత్రలు ఉపయోగపడతాయి. ఇప్పటికే మండలంలోని పలు విద్యాసంస్థల్లో త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది సమావేశాలు నిర్వహించి నులిపురుగుల నివారణ పై అవగాహన కల్పించారు. విద్యార్థులను చైతన్యపరిచారు. నేడు మాత్రలు పంపిణీ చేయనున్నారు.

## బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

*మునగాల ఆగస్టు 10 ప్రభాతవార్త*

రైతు బీమా పథకానికి ఈ నెల 13 లోగా దరఖాస్తు చేసుకోవాలని ఏవో బి రాజు తెలిపారు. జూన్ 5 లోపు కొత్త పాస్ పుస్తకం పొందినవారు. 18 నుంచి 59 సంవత్సరాలలోపు వయసు కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు ఫామ్, దరఖాస్తు దారుని ఆధార్, నామిని ఆధార్, పాస్ పుస్తకం జిరాక్స్ రైతు వేదిక కార్యాలయంలో అందించాలన్నారు. ఈ అవకాశాన్ని కొత్త పాస్ పుస్తకం పొందిన రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



# సీ ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు గోల్ మాల్

### నకిలీ పేర్లతో స్వాహా చేసిన మాజీ ప్రజాప్రతినిధి పీ ఏ
### ఎమ్మెల్యేకు ఫిర్యాదుతో బయటపడ్డ బాగోతం
### విచారణ జరుపుతున్న పోలీసులు

*కోదాడ, ఆగస్టు 10, ప్రభాతవార్త:*
కోదాడ నియోజకవర్గంలో సీ ఎం రిలీఫ్ ఫండ్ స్కాం బయటపడింది. బీ ఆర్ ఎస్ ప్రభుత్వం వున్నప్పుడు అప్పటి ఎమ్మెల్యే పీ ఏ గా చెప్పుకున్న ఒక వ్యక్తి తో పాటు కొందరు బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఈ స్కాం లో ఉన్నట్లు సమాచారం. తమకు ఆర్థిక సహాయం కావాలని దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు చెక్కులు మంజూరైన తరువాత లబ్దిదారులకు కాకుండా వారి పేర్లు, ఇంటి పేర్లతో సరిపోయే వేరే వ్యక్తులకు ఆ చెక్కులను ఇచ్చి వారితో ఆ మొత్తాన్ని డ్రా చేసుకొని వాటాలు వేసుకొని పంచుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ వ్యవహారంలో సెక్రటేరియట్ కు చెందిన ఒక ఉద్యోగి ప్రమేయం కూడా ఉన్నదని, చెక్కులు మంజూరయ్యే సమయంలో లబ్ధిదారుల వివరాలను ఆయన ఇక్కడి వ్యక్తులకు చేరవేసేవాడనీ సమాచారం.

దీనితో ఎం ఎల్ ఏ క్యాంప్ కార్యాలయంలో పని చేసే వారు లబ్ధిదారుల పేర్లు, ఇంటి పేర్లతో సరిపోయే వ్యక్తుల వివరాలు వెతికి పట్టుకొని వారికి కొంత మొత్తం ఆశ చూపి వచ్చిన చెక్కులను నకిలీ లబ్దిదారులకు అందించేవారు. చెక్కులు డ్రా చేసిన తరువాత వాటాలు వేసుకుని పంచుకున్నారు. ఈ విధంగా సింగారం కు చెందిన ఒక వ్యక్తి పేరిట మంజూరైన చెక్కును ఏకంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జగ్గయ్యపేట మండలం బూడవాడ కు చెందిన వ్యక్తి తో డ్రా చేయించారు. ఈ తంతు 2020 కరోనా సమయం నుండి జరుగుతున్నదని సమాచారం.

కరోనా సమయంలో సీ ఎం ఆర్ ఎఫ్ చెక్కులు మంజూరీ లో జాప్యం జరగడంతో అక్రమార్కులు ఇదే అవకాశంగా తీసుకుని ఈ దందా కు తెరలేపారు. సీ ఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొని సంవత్సరం గడిచిన చెక్కులు రానివారు క్యాంప్ కార్యాలయంలో సంప్రదిస్తే మీకు చెక్కులు రాలేదు, త్వరలోనే వస్తాయని చెప్పేవారు. ఈ విధంగా వారు గత 4 సంవత్సరాల్లో 100 కి పైగా చెక్కులను డ్రా చేశారనే ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. ఈ స్కాం విలువ సుమారు కోటి యాభై లక్షలకు పై ఉందని సమాచారం. ఈ క్రమంలో తమకు చెక్కులు రాని కొందరు దరఖాస్తుదారులు ఇటీవల ప్రస్తుత ఎం ఎల్ ఏ పద్మావతి కి ఫిర్యాదు చేయడం తో చెక్కుల గోల్ మాల్ విషయం బయటపడింది. కాగా ఇప్పటివరకు ఎన్ని చెక్కులు ఇలా డ్రా చేశారు, ఎంత మొత్తం దుర్వినియోగం చేశారనే విషయం ఇంకా నిర్ధారణ కాలేదు. చెక్కుల గోల్ మాల్ విషయం బయటకు తెలియడం తో గతంలో సీ ఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొని చెక్కులు రానివారు తమ వివరాలతో క్యాంప్ ఆఫీసుకు వెళుతున్నారు.

దీనిపై ఇప్పటికే పోలీసులు ప్రాథమికంగా విచారణ ప్రారంభించారని, బీ ఆర్ ఎస్ కు చెందిన నాయకుల ప్రమేయం పై విచారణ జరుపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇప్పటికే కొందరిని అదుపులోకి తీసుకొని రహస్యంగా విచారణ జరుపుతున్నారని, ఈ స్కాంలో ఇంకా ఎవరెవరు ఉన్నారనే విషయం పై దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. మొత్తం ఈ వ్యవహారం కోదాడ నియోజకవర్గం లో ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ఆసుపత్రులలో చికిత్స పొంది, ఆర్థికంగా నిస్సయ స్థితిలో ఉన్నవారి చెక్కులను నకిలీ పేర్లతో కాజేయడం పట్ల లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# త్వరలో మీ సేవ ఆపరేటర్లకు వెల్ఫేర్ బోర్డు అమలు

**- మీ సేవ సమస్యలు పరిష్కారం కానప్పుడు పదవికి రాజీనామా చేస్తా**

**- టిజిఎంఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బైరా శంకర్**

*తల్లాడ, ఆగస్టు 10, ప్రభాతవార్త*
మీ సేవ ఆపరేటర్ల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా టిజిఎంఎఫ్ పనిచేస్తుందని, సమస్యలు పరిష్కారం కానప్పుడు తన పదవిని వదులుకుంటానని టిజిఎంఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బైరా శంకర్ అన్నారు. ఆదివారం ఖమ్మంలో ఐఎంఏ ఫంక్షన్ హాల్‌లో మీ సేవ మిత్రుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం జిల్లా అధ్యక్షుడు





కామిశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదమూడు సంవత్సరాల నుండి మీ సేవ నిర్వాహకుల సంక్షేమం కోసం నిరంతరం రాజీలేని పోరాటాలు జరుగుతుందని, త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా మీ సేవ విఎల్ఏలకు వెల్ఫేర్ బోర్డు అమలుకానుందని, తద్వారా కార్మికుల సంక్షేమం కోసం ఉన్న హక్కులు మీ సేవ నిర్వాహకులకు కూడా అందుతాయని, ఎన్నో ఏళ్ళ నుండి తమ సంఘ సభ్యులు పోరాటాల ఫలితంగానే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని గుర్తు చేశారు. అలాగే దశాబ్ద కాలం నుండి మీ సేవ నిర్వాహకులకు కమీషన్ కూడా పెంచడం కోసం ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, త్వరలోనే పెరగనున్నాయని శంకర్ స్పష్టం చేశారు. గతంలో కొత్త మీ సేవలు, ఆధార్ నిర్వాహకులపై వేసిన అపరాధ రుసుములపై హైకోర్టులో పిటిషన్లు వేసి మీ సేవల పక్షాన రాజీలేని పోరాటాలు చేయడం ద్వారానే సాధ్యమైందని మీ నమ్మకంతోటే నేను ఈ స్థాయిలో ఉన్నానని, మీ సమస్యలు పరిష్కారం కానప్పుడు పదవిని వదులుకుంటానని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి ఎండి. మోహిద్ మాట్లాడుతూ సీఎస్ఈలకు మీ సేవ సర్వీసులు ఇవ్వడం కోసం ఎంఓయు కుదుర్చుకున్నట్లు తమకు తెలియడంతో మూడు రోజుల పాటు బైరా శంకర్ నాయకత్వంలో నిర్విరామ కృషి ఫలితంగా ఒప్పందాన్ని అమలుచేయకుండా వెనక్కి తగ్గారని, కొందరు ద్రోహులు దీనిని సమర్ధించారని ధ్వజమెత్తారు. రాష్ట్ర నాయకుడు బూరుగు ముఖేష్ మాట్లాడుతూ ఇటీవల ఆధార్ సర్వీస్‌లకు సంబంధించి యూడి ఐడి అధికారులు కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నారని, అవగాహన లేకుండా ఆపరేటర్లు బంధు ప్రీతి వల్లో, స్నేహితుల వల్లో ఆధార్ తీయడం ద్వారా ఇబ్బందులు పడాల్సి వస్తుందని, భవిష్యత్తులో ఆధార్ మరింత కఠినతరం కానుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మీ సేవ లీగల్ సెల్ నాయకులు రాయల ఉదయ్, కామిశెట్టి శ్రీనివాసరావు, జాజం శ్రీనివాసరావు, ఎన్. వేణుగోపాల్‌రెడ్డి, బి. సీతయ్య, సంక్రాంతి చంద్రశేఖర్, ఎండి. బహుదూర్, వి. లక్ష్మారెడ్డి, షేక్ ఆయేషా, తూమాటా మధు, చిర్రా నాగయ్య తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# మీ సేవ అసోసియేషన్ అధ్యక్షుడిగా కామిశెట్టి, కార్యదర్శిగా జాజం

*తల్లాడ, ఆగస్టు 10, ప్రభాతవార్త*
మీ సేవ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా కామిశెట్టి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా జాజం శ్రీనివాసరావులను ఎన్నుకున్నారు. ఆదివారం జరిగిన మీ సేవ అసోసియేషన్ జిల్లా కమిటి సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు బైరా శంకర్, ప్రధాన కార్యదర్శి ఎండి. మోహిద్ ప్రకటించారు. గౌరవ అధ్యక్షులుగా కుర్రా





అనిల్ కుమార్, కోశాధికారిగా ఎండి. బహదూర్, ఉపాధ్యక్షులుగా రామిని వెంకటేశ్వరరెడ్డి, పి. అచ్యుత్, తూమాటి మధు, యరమల శ్రీనివాసరెడ్డి, జాయింట్ సెక్రటరీలుగా నల్లపురెడ్డి శిరీష వేణుగోపాల్, గద్దె సౌమ్య వినయ్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా చిర్రా నాగయ్య, కొణతం కాళేశ్వరరెడ్డి, వేములపల్లి అశోక్, గౌరవ సలహాదారులుగా బి. సీతయ్య, బి. ఆనంద్, మహిళా కార్యదర్శిగా షేక్ ఆయేషాతో పాటు షేక్ రంజాన్ అలీ, యంగల రవికుమార్ ఎన్నికైనట్లు వారు తెలిపారు.

## ఘనంగా అరిబండి వర్ధంతి




*నేరేడుచర్ల,ఆగస్టు 10, ప్రభాతవార్త :*
తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు మిర్యాలగూడెం మాజీ శాసనసభ్యులు అమరజీవి కామ్రేడ్ ఆరి శాసనసభ్యులు బండి లక్ష్మి నారాయణ వర్ధంతిని ఆదివారం సిపిఐఎం కార్యాలయం లో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆయన ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సిపిఎం పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్ మాట్లాడుతూ కామ్రేడ్ అరిబండి తెలంగాణలో ప్రాంతంలో పోరాడినవ్యక్తి జాగృతివెట్టి చాకిరికి వ్యతిరేకంగా సాగిన పోరాటంలో పాల్గొని భూమి భుక్తి విముక్తి కై జరిగిన సాయుధ రైతాంగ పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొని నాటి నిజాం నిరంకుశ విధానాలపై పోరాటం చేశాడని అన్నారు. బడిపంతులు ఉద్యోగానికి రాజీనామా చేసి ఈ ప్రాంత ప్రజా సమస్యలపై పెద్ద ఎత్తున పోరాటం చేశాడని రైతాంగ సమస్యలపై రాజీలేని పోరాటం చేసిన గొప్ప నాయకుడని అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గం నుండి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది ఈ ప్రాంత సమస్యలపై అసెంబ్లీలో కొట్లాడి నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశాడని ఎలాంటి స్వార్థం లేకుండా నిరాడంబరమైన జీవితం గడిపిన గొప్ప నాయకుడు అని అన్నారు.ఈ కార్యక్రమంలో నీల రామ్మూర్తి సట్టు శ్రీను గుర్రం యేసు గుంజ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానస్పద స్థితిలో వివాహిత మృతి

*పాలక వీడు ఆగస్టు 10 ప్రభాతవార్త*



అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి చెందిన సంఘటన పాలకవీడు మండలంలోని రావి పహాడ్ గ్రామంలో శనివారం రాత్రి జరిగింది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రవి పహాడ్ గ్రామంలో బట్టాకళాశ్రీ (20) ఇంట్లో తన భర్తతో పాటు 7 నెలల పాపతో తో కలిసి నిద్రిస్తుండగా గుండెపోటు రావడంతో ఆసుపత్రికి తీసుకువెళ్లేసరికి మృతి చెందిందని భర్త పవన్ తన మామ శేషగిరిరావుకు ఫోన్ చేసి చెప్పాడు.అయితే శేషగిరిరావు వచ్చి చూసే సరికి మృతి చెందిన కళాశ్రీ మెడ భాగంతోపాటు శరీరంపై గాయాలు ఉండడంతో తన కూతుర్ ని గత కొంతకాలంగా భర్త పవన్ అత్త మామ ఉమా హనుమంతు ఆడపడుచు ప్రియ వేధిస్తున్నారని కొట్టి ఫ్యాన్ ఉరివేసి చంపారని పోలీసులకు ఫిర్యాదు చేశారు.జాన్ పహాడ్ గ్రామానికి చెందిన కళాశ్రీ కు రవి పహాడ్ గ్రామానికి చెందిన బట్టా పవన్ ను ప్రేమించి పెద్దలను ఒప్పించి 18 నెలల క్రితం వివాహం చేసుకున్నారు. వీరికి ఏడు నెలల పాప కూడా ఉంది.అయితే గత కొంతకాలంగా భర్త భార్యకు మధ్య మనస్పర్థలు వచ్చాయని తరచూ వీరు మధ్య గొడవలు జరుగుతున్నట్లు సమాచారం. కళాశ్రీ తండ్రి శేషగిరిరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని హుజూర్నగర్ ఏరియా హాస్పిటల్ త్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించిదర్యాప్తు చేస్తున్నట్లు పాలకవీడు ఎస్ఐ ఆర్ కోటేష్ తెలిపారు. సంఘటన స్థలాన్ని ఆదివారం సాయంత్రం కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి పరిశీలించారు

## పాలేరు ప్రజల అండగా ఉంటా...మాజీ ఎమ్మెల్యే కందాళ

*తిరుమలాయపాలెం, ఆగష్టు 10 (ప్రభాత వార్త)*
ప్రజల కష్ట నష్టాల్లో ఎల్లప్పుడూ అండగా ఉంటానని,వెనకడుగు వేసే ప్రసక్తే లేదని మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు.పాలేరు నియోజకవర్గంలో ఆదివారం ఆయన పర్యటించారు.పర్యటనలో భాగంగా తిరుమలాయపాలెం మండలంలోని సోలిపురం గ్రామంలో మందుల రాములు ఇటీవల మరణించగా ఆయన నివాసాన్ని సందర్శించి రాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కుమారులు మందుల మల్సూ ర్,నాగరాజు లను పరామర్శించి ఓదార్చారు.జూపెడ గ్రామంలో కోట శ్రీనివాస రెడ్డి మాతృమూర్తి కోట రామనర్సమ్మ మొదటి సంవత్సరికానికి హాజరై,ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇస్లావత్ తండాలో ఇటీవల మరణించిన ఇస్లావత్ లాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. తెట్టేలపాడు గ్రామంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు బిళ్లగిరి ధనుంజయ్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కార్మికులకు చేనేత భరోసా కల్పించాలి

*గట్టుప్పల్,10ఆగస్టు,ప్రభాతవార్త:*

చేనేత కార్మికులకు ఎలాంటి షరతులు లేకుండా జియో ట్యాగ్ ఉన్నవారందరికీ చేనేత భరోసా పథకం అమలు చేయాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ డిమాండ్ చేశారు.ఆదివారం గట్టుప్పల్ మండల కేంద్రంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు కర్నాటి వెంకటేశం అధ్యక్షతన నిర్వహించిన తెలంగాణ చేనేత కార్మికసంఘం మండల మహాసభలో ఆయన మాట్లాడారు.చేనేత కార్మికులు,సహకార సంఘాల వద్ద నిల్వఉన్న వస్త్రాలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని సూచించారు.మార్కెట్ సౌకర్యంలేక నిల్వలు పేరుకుపోయి,గిట్టుబాటు కూలిగిట్టక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.సహకార సంఘాల క్యాష్ క్రెడిట్ మాఫీ,ఎలాంటి షరతులు లేకుండా లక్ష రూపాయల రుణం అందించాలని ప్రభుత్వాన్నికోరారు.లక్ష రూపాయలకంటే ఎక్కువ రుణాలపై ప్రభుత్వం హామీ ఇచ్చినా అమలు



చేయలేదని ఆవేధన వ్యక్తం చేశారు.నకిలీ ప్రింట్‌చీరలను అరికట్టి చేనేత కార్మికుల జీవనోపాధి కాపాడాలని కోరారు.రాష్ట్ర నాయకుడు కర్నాటి మల్లేశం మాట్లాడుతూ చేనేత కార్మికులకు అంత్యోదయ రేషన్‌కార్డులు,రూ.5లక్షల ఆరోగ్య బీమా,చేనేత కేంద్రాలలో యారన్ డిపోలు ఏర్పాటు చేయాలని కోరారు.అదేవిదంగా అర్హత ఉన్న కార్మికులకు 120గజాల ఇంటిస్థలం,కేంద్రం 10లక్షలు,రాష్ట్రం 5లక్షల రూపాయలతో హౌస్ కం వర్క్‌షెడ్ నిర్మాణం కల్పించాలన్నారు.సభలో తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించారు.అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు.అధ్యక్షుడుగా గంజి



కృష్ణయ్య,ప్రధాన కార్యదర్శిగా కర్నాటి వెంకటేశం,ఉపాధ్యక్షులు కర్నాటి వెంకటేశం,ఏలె శివశంకర్,కట్ట జనార్ధన్,సహాయ కార్యదర్శులుగా జెల్ల అంజయ్య,జూలూరు కృష్ణయ్య,కోశాధికారిగా కర్నాటి వీరేశం,సభ్యులు గడ్డం నరసింహ,అవ్వారి భావన ఋషి,చెన్న సురేష్,అవ్వారి కొండయ్య,కర్నాటి కళావతిలు ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో కందగట్ల గణేష్,భావండ్ల ఆంజనేయులు,చెరుపల్లి సత్యనారాయణ,పున్న కిశోర్,అందెం రాములు ,చెరుపల్లి కృష్ణయ్య,మందుల శంకర్,కర్నాటి యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

# నెర్మటనుండి శేరిగూడెం రోడ్డును బిటిరోడ్డుగా మార్చాలి..

## నిధులు మంజూరు చేసి వెంటనే పనులు ప్రారంభించాలి

## సిపిఎం మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ

*చండూరు రూరల్,10ఆగస్టు,ప్రభాతవార్త:*

నెర్మటనుండి శేరిగూడెం రోడ్డును బిటిరోడ్డుగా మార్చాలని,నిధులు మంజూరుచేసి వెంటనే పనులు ప్రారంభించాలని సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ అన్నారు.ఆదివారం చండూరు మండల పరిధిలోని నెర్మట గ్రామంలో ఇంటింటికీ సిపిఎం కార్యక్రమంలో భాగంగా నెర్మటనుండి శేరిగూడెం రోడ్డును ఆయన పరిశీలించారు.ఈ రోడ్డు వెంట నడవాలంటే ప్రజలు,వాహనదారులు తీవ్ర



ఇబ్బందులు పడుతున్నారన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలముందు ఈ రోడ్డును బాగు చేస్తామని హామీ ఇచ్చిందని,ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం 11సంవత్సరాలు ప్రజాసమస్యలు పరిష్కరించకుండా విధ్వంస పాలన కొనసాగిస్తుందని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలు లేకపోవడంతో ప్రజా సమస్యలు పరిష్కారం కావడంలేదని,ఎన్నికలు నిర్వహించి సమస్యలు పరిష్కరించాలన్నారు.గత ఏడాదికాలంగా అధికారుల ఇన్చార్జి పాలనలో జవాబుదారితనం లోపించిందని,దీంతో అభివృద్ధి కుటుంపడిందని,గతంలో ఉన్న బస్సు సౌకర్యం అనివార్య కారణాలవల్ల బందుచేశారని తిరిగి పునరుద్దరించాలన్నారు.బస్టాండ్ ముందుఉన్న మురికికాల్వను బాగుచేయాలని,గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో ఆంధోళన,పోరాటాలను నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు ఈరటి వెంకటయ్య,స్వామి, బొమ్మరగోని యాదయ్య,నరసింహ,గ్రామ ప్రజలు బుర్కల సాయిలు,ముడిగ వెంకన్న,ఈరగట్ల నరసింహ,బొడ్డుపల్లి రమేష్,ఈరటి చిన్న వెంకన్న,నాగిళ్ల శ్రీహరి,తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని యాచకురాలు మృతి

*కొండమల్లేపల్లి,10ఆగస్టు,ప్రభాతవార్త:*



కొండమల్లేపల్లి చౌరస్తాలో గుర్తు తెలియని సుమారు 60నుండి 65 సంవత్సరాల వయసుగల మహిళ యాచకురాలు అనారోగ్యంతో బాధపడుతూ నడవలేని స్థితిలో ఉండగా,గమనించి ఈ నెల 8వ తేదీ శుక్రవారం 108 సహాయంతో సదరు మహిళను దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించగా,చికిత్స పొందుతూ 9వ తేదీ శనివారం అర్ధరాత్రి చనిపోయినట్లు పోలీసులు తెలిపారు.మహిళ ఆకుపచ్చ పువ్వులుగల చీర ధరించి ఉన్నదని,ఆమె కుడిచేయి విరిగి వేలాడుతున్నదని.మహిళకు సంబంధించిన సమాచారం తెలిసినవారు కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ 8712670226,సిఐ 8712670158 నెంబర్లకు సమాచారం అందించాలని అన్నారు.

# ఘనంగా సుదర్శన హోమములు,

*మేళ్లచెరువు ఆగష్టు 10 ప్రభాతవార్త*



స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో, ప్రియా నగర్‌లో వేంచేసియున్న శ్రీకోదం డ రామాలయంలో ఆదివారం శ్రావణ మాసోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా సుదర్శన హోమములు, శ్రీయాగములు, పంచామృత అభిషేకములు, కుంకుమార్చనలు, మంగళహారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, గుడిసేవలు, విశేష అర్చన లు, ఆరాధనలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో అర్చకులు. పెద్ద సం ఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగుల మండలశాఖ అధ్యక్షునిగా పుల్లయ్య

*మేళ్లచెరువు ఆగష్ట్ 10 ప్రభాతవార్త*

మండలకేంద్రమైన మేళ్లచెరువులో తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ ఉద్యోగుల ఉమ్మడి మండలశాఖ భవనంలో ఆదివారం జరిగిన ఉమ్మడి మేళ్లచెరువు మండల స్థా యి సమావేశంలో ఉమ్మడి మేళ్లచెరువు మండలశాఖ అధ్యక్షునిగా పుల్లయ్యను ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా పూర్ణాచారి,కోశాధికారిగా కర్నాటి లక్ష్మి నర్సిం‌హారెడ్డి,అసోసియేట్ అధ్యక్షునిగా వెంకటరెడ్డి,ఉపాధ్యక్షులుగా శ్రీనివాసాచారి,పెద్ది మాగేశ్వరి,ఆర్గనైజింగ్ కార్యదర్శిగా రమణారెడ్డి,సుగుణమ్మ,ప్రచా ర కార్యదర్శిగా ఫాతిమా,జిల్లా కౌన్సిల్ మెంబర్‌గా భద్రు ఎన్నికయ్యారు తదుపరి నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. రి టైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని



కోరారు. ఈ కార్యక్రమాల్లో సంఘ రాష్ట్ర ఉపాధ్య క్షులు రావెళ్ల సీతారామయ్య,జిల్లా అధ్యక్షులు సుదర్శనరెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి రాంబాబు,ఎన్నికల అధికారులు విద్యాసాగర్,గడ్డం నర్సయ్యతోపాటు పెద్ద సంఖ్యలో రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులంతా పాల్గొన్నారు.




# పలివెలలో వైభవంగా అమ్మవారికి బోనం సమర్పణ

*మునుగోడు ఆగస్టు 10 ప్రభాత వార్త*



మండల పరిధిలోని పలివెల గ్రామంలో కుమ్మర్ల కులస్తుల ఆధ్వర్యంలో ఆదివారం మొదటి బోనం వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామ దేవతకు భక్తిపూర్వకంగా మొదటి బోనం ఊరేగింపుతో వచ్చి దేవతలకు సమర్పించారు. వేడుకల సందర్భంగా భక్తులంతా పెద్ద ఎత్తున హాజరై, అమ్మవారిని దరిశించి ఆశీర్వాదాలు పొందారు. అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించి, అందరికీ ప్రసాదాన్ని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కుమ్మర్ల సంఘం అధ్యక్షులు కొరుపోలు అశోక్, చిలువేరు సత్తయ్య, కొరుపోలు శ్రీనివాస్, కొరుపోలు రాములు, నరేష్, లింగయ్య, శ్రవణ్, స్వామి, రోజా, మానస తదితరులు పాల్గొని అమ్మవారికి సేవలందించారు.

# రైతుబీమా పాలసీ నమోదు ప్రక్రియ..

*గట్టుప్పల్,10ఆగస్టు,ప్రభాతవార్త:*

రైతు బీమా కింద 2025 సంవత్సరానికి పాలసీ నమోదు ప్రక్రియ ప్రారంభమైందని, 5-06-2025 నాటికి కొత్త పట్టాదార్ పాస్‌పుస్తకాలు పొందిన రైతులు తక్షణమే పాలసీ నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.పాలసీ కాలం 8సంవత్సరాలు ఉంటుందని,18 సంవత్సరాలనుండి 59 సంవత్సరాల లోపు వయసుఉన్న రైతులు మాత్రమే అర్హులని తెలిపారు.ఇప్పటికే రైతుబీమా కింద నమోదు చేసుకున్నవారు తమ రెన్యూవల్ స్థితిని సంబంధిత ఏఈవోతో నిర్ధారించుకోవాలన్నారు., నమోదు చివరి తేదీ 13-8 2026 వరకు ఉంటుందని ఆయన తెలిపారు.నమోదు చేసుకున్నవారు ఏవైనా సవరణలు చేయాల్సిఉంటే ఈ నెల 12వ తేదీలోపు సంబందిత పత్రాలతో ఏఈవోలేదా ఎంపవోని సంప్రదించి సవరణ చేయించుకోవాలని తెలిపారు.

# సీత్లా భవాని పూజా కార్యక్రమం



*కొండమల్లేపల్లి,10ఆగస్టు,ప్రభాతవార్త:*

గిరిజనులు ప్రతిఏటా నిర్వహించే సీత్లాభవాని పండుగను కొండమల్లేపల్లి మండలంలోని బంజారా భవన్‌వద్ద బంజారా సంఘం ఆధ్వర్యంలో గిరిజనులు భక్తి శ్రద్ధలతో ఆదివారం ఘనంగా నిర్వహించారు ప్రజలు,పశుపక్ష్యాదులు ఆరోగ్యంగా ఉండాలని,పాడిపంటలు సమృద్ధిగా పండాలని,వర్షాలు కురవాలని గిరిజన నాయకులు సీత్ల భవానీకి ధూప,దీప నైవేధ్యాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి బంజారా సంఘం అధ్యక్షులు రామావత్ లాలునాయక్,ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ సురేష్,మల్లేపల్లి ఎంఈవో నాగేశ్వర్‌రావు,బంజారా సంఘం ఉద్యోగస్తులు,బోవోజీలు,సంఘం నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

*నకిరేకల్ ఆగస్టు 10 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలోని ఉన్న జనాభా ప్రాతిపదిక ప్రకారం బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికలలో 42!! రిజర్వేషన్లు అమలు చేయాలని ఈరోజు నకిరేకల్ మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కామ్రేడ్ కందాల ప్రమీల మాట్లాడుతూ బీసీలకు42 శాతం రిజర్వేషన్లుకల్పించాలని చిత్తశుద్ధి ఏ బూర్జువా పార్టీలకు లేదని, ప్రస్తుతం ఓట్ల రాజకీయాలునడుస్తున్నాయని అని అన్నారుదీనిపై కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సమగ్ర విచారణ చేపట్టాలని అన్నారు,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సంవత్సరం పాటు కుల గణన పేరుతో సమగ్ర సర్వే చేసిందని ఆ సర్వేలో బీసీలు 56!!, ఎస్సీలు 17!!, ఎస్టీలు 10!!, ఓసీలు 10!!, నాది ఏ కులము కాదని 3!! మంది ఉన్నారని. దీని ప్రకారం బీసీలకు 42!! రిజర్వేషన్లు కల్పించాలని అసెంబ్లీలో బిల్లు ప్రవేశ పెట్టగా అన్ని పార్టీలు మద్దతిచ్చాయని కానీ గవర్నర్ వద్దకు పంపిన ఆర్డినెన్స్ను గవర్నర్ రాష్ట్రపతి వద్దకు పంపగా బిజెపి ప్రభుత్వం బిసి రిజర్వేషన్లలో ముస్లిమ్స్ ని తొలగించాలని బిల్లు పాస్ కాకుండా నిలిపి వేసిందని, బిజెపి పాలిత రాష్ట్రాలైన గుజరాత్, ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో ముస్లిమ్స్ ని బీసీలుగానే పరిగణిస్తున్నారని బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఒక న్యాయం తెలంగాణలో మరొక న్యాయంగా కేంద్ర ప్రభుత్వం విభజించి పాలిస్తున్నదని దుయ్య బట్టారు. ఈ నిరసన కార్య క్రమంలో పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్,టౌన్ కార్యదర్శి వంటేపాక వెంకటేశ్వర్లు, పార్టీ సీనియర్ నాయకులు యానాల కృష్ణారెడ్డి పార్టీ మండల కమిటీ సభ్యులు ఒంటె పాకకృష్ణ, పాలడుగు పరమేష్,గింజల లక్ష్మి, గుడుగుంట్ల బుచ్చి రాములు, షాబాద్ బిక్షం రెడ్డి మర్రిఎల్లయ్య,పాలడుగునరసింహ, సిరికొండ శివ, చౌగోని రాములు తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ శాఖ రైతు బీమా పథకం

*ప్రభాతవార్త నకిరేకల్ ఆగస్టు 10*

రాష్ట్రప్రభుత్వంప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు బీమా పథకానికి సంబంధించి 2025 బీమా సంవత్సరం ప్రారంభం కానుంది,నూతనంగా పట్టాదారు పాస్‌బుక్ పొందిన వారు(05 జూన్ 2025 వరకు భూభారతి లో డిజిటల్ సంతకం అయి ఉండాలి)తమ యొక్క క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద నేరుగా రైతు దరఖాస్తు చేసుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు మహమ్మద్ జానిమియా గారు తెలిపారు. రైతు బీమా పథకం కింద తెలంగాణ ప్రభుత్వం రైతులకు ప్రీమియం ఉచితంగా చెల్లించి ఎల్ఐసిసంస్థ ద్వారా రైతులు ఏ విధంగా మరణించినా (సహజ మరణం కూడా), వారి కుటుంబానికి రూ. 5 లక్షల పరిహారం అందుతుంది. ఈ పథకం రైతు కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తోంది, 18 నుంచి 59 ఏళ్ల మధ్య వయస్సు ఉన్నవారు రైతు బీమాకు అర్హులు (అనగా 14 ఆగస్టు 1966 నుండి 14 ఆగస్టు 2007 తేదీ ) మధ్యలో పుట్టిన రైతులు మాత్రమే



దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించటం జరుగుతుంది వ్యవసాయ అధికారి అన్నారు. రైతు బీమా చేసుకోవడానికి కావాల్సిన పత్రాలు 1.దరఖాస్తు ఫారం. 2.రైతు ఆధార్ కార్డు. 3.నామిని ఆధార్ కార్డు. 4.రైతు పట్టాదారు పాసుపుస్తకం లేదా 05 జున్ 2025 వ తేదీ వరకు భూ భారతిలో డిజిటల్ సంతకం ఇట్టి పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి ఆఖరి తేదీ ఆగస్టు 13.2025 అలాగే ఇంతకుముందు రైతు భీమా చేయించుకున్న రైతులు ఆధార్ కార్డులో ఏమైనా మార్పులు ఉన్నా లేదా మీ నామినీని మార్చలనుకున్న మీ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని ఏఈ ఓ నీ రైతు వేదిక వద్ద సంప్రదించి దరఖస్తూ ఇవ్వగలరు అని తెలియజేసారు.

# బీసీ బిల్లును 9వ షెడ్యూల్లో చేర్చాలి

## : సిపిఎం డిమాండ్



**చిట్యాల, ఆగస్టు 10, ప్రభాతవార్త** కేంద్ర ప్రభుత్వం తెలంగాణ బీసీ రిజర్వేషన్ బిల్లును రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్డ్ లో చేర్చాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ,అవిశెట్టి శంకరయ్యలు డిమాండ్ చేశారు. స్థానిక మహనీయుల విగ్రహాలవద్ద ఆదివారం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ధర్నా కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. వెనుక బడిన తరగతుల బిసి లకు తెలంగాణా రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి, రాష్ట్రపతి ఆమోదం కోసం పంపినా, కేంద్ర ప్రభుత్వం తగిన రీతిలో స్పందించక పోవడం విచారకరం అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం బి.సి రిజర్వేషన్ 42 శాతం అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తే, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా వెనకబడిన తరగతులకు అన్యాయం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్, జిట్ట సరోజ, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, మెట్టు పరమేష్, ఐతరాజు యాదయ్య, గుడిసె లక్ష్మి నారాయణ, అక్కెనపల్లి నాగయ్య,పాలమాకుల అర్జున్, మేడి సుగుణమ్మ, జిట్ట స్వామి, చంద్రమోళి, చొప్పరి లింగయ్య, పోతులూరి పాల్గొన్నారు.

# బిజెపి కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం

**కట్టంగూర్,ఆగస్టు 10, ప్రభాతవార్త,** మండలంలోని మునుకుంట్ల గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు పసుల సైదులు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన విషయం విదితమే. ఆదివారం పసుల సైదులు భార్య పసుల విజయలక్ష్మి కి కట్టంగూర్ మండల భారతీయ జనతాపార్టీ నాయకులు సేకరించిన రూ. 40వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ మండల అధ్యక్షుడు నీలం నాగరాజుగౌడ్, జిల్లా సీనియర్ నాయకులు పబ్బు వెంకటేశ్వర్లుగౌడ్, పాదూరి వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఊట్కూరి చిరంజీవి, ఉపా ధ్యక్షులు పులకరం నాగరాజు, పందుల యాదయ్య, సిద్దగోని మల్లికార్జున్ గౌడ్, బూత్ అధ్యక్షులు పబ్బు వినయ్, కార్యకర్తలు పాల్గొన్నారు.



# డిండి ప్రాజెక్టులో పెరుగుతున్న నీటిమట్టం

*డిండి,ఆగస్టు 10, ప్రభాతవార్త,*



ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు డిండి జలాశయానికి దుందుభి వాగు ద్వారా వరద ప్రవాహం పెరుగుతుంది. దీంతో డిండి ప్రాజెక్టు జలాశయంలోకి 2500 క్యూసెక్కుల నీరు వస్తుందని ఇరిగేషన్ ఏఈ పరమేష్ తెలిపారు. ప్రాజెక్టు స్థాయి నీటిమట్టం 36 అడుగులు కాగా 24 అడుగులకు చేరిందని తెలిపారు. పైన కురుస్తున్న వర్షాలకు ఎటిమట్టం మరింత పెరగనుందని తెలిపారు.




# కేతేపల్లి విద్యార్థిని ప్రతిభ

*ప్రభాతవార్త కేతేపల్లి ఆగస్టు 10*



ఈరోజు నిర్వహించిన తుది విడత ఈఏపిసి ఈటి 2025 ఇంజినీరింగ్ కౌన్సిలింగ్ లో మోడల్ స్కూల్, కొర్లపహాడ్, కేతేపల్లి మండలానికి చెందిన ఎంపీసీ సెకండ్ ఇయర్ విద్యార్థిని వలకీర్తి మధులిఖ ర్యాంకు ( 17995) ఇంజనీరింగ్ విభాగంలో టాప్ ఇంజనీరింగ్ కాలేజ్ అయిన గీతాంజలి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ జి సి టి సి లో సిఇసి విభాగంలో సీటు సాధించినట్లు ప్రిన్సిపాల్ మమత తెలియజేశారు. ఈ సంధర్బంగా కాలేజ్ ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, విద్యార్థినికి అభినందనలు తెలియజేశారు.

# వికలాంగులకు 6000 పింఛన్ ఇవ్వాలి

*చిట్యాల, ఆగస్టు 10, ప్రభాతవార్త*

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు వికలాంగులకు, చేయూత పింఛన్దారులకు ఇచ్చిన హామీ ప్రకారం 6000గా పింఛన్ ఇవ్వాలని ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర నాయకుడు మేడి శంకర్ మాదిగ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్ మాదిగలు డిమాండ్ చేశారు. నేడు చిట్యాల పట్టణంలో జరగనున్న నకిరేకల్ మునుగోడు నియోజకవర్గాల చేయూత పెన్షన్ దారుల సమా వేశానికి ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ హాజరు అవుతున్నారని తెలిపారు. ప్రతి గ్రామం నుండి వికలాంగులు, చేయుత పెన్షన్దారులు అధిక సంఖ్యలో హాజరుకావాలని వారు పిలుపునిచ్చారు.

# జగద్గురు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు

*నార్కెట్పల్లి ప్రభాతవార్త ఆగస్ట్ 10*



నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ గోవిందమంబ సమేత జగద్గురు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారికి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు హైకోర్టు న్యాయవాది దానోజు గోవర్ధన చారి. ఆదివారం హైదరాబాదు నుండి విజయవాడ వెళ్తున్న సందర్భంగా ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. దేవస్థానం వ్యవ స్థాపకులు పెందోట సోమయ్య వారికి దేవస్థానం అభివృద్ధి, దేవస్థానంలో పెండింగ్ లో ఉన్న పని విషయాలు తెలియజేయగా దేవస్థానం అభివృద్ధికి తనవంతుగా రూ.10,000/ రూపాయలు నగదును వ్యవస్థాపకులకు అందించారు .దేవస్థానం అర్చకులు ఉత్తరపల్లి అనంత చార్యులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి దేవస్థానం పక్షాన దేవస్థానం పక్షాన శాలువా తో చిరు సత్కారం చేశారు .కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వాకులు గడగోజు సత్యనారాయణ చారి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమించండి

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మహమ్మద్ సలీం

**నల్గొండ టౌన్ ఆగస్టు 10, ప్రభాత వార్త:** నల్గొండ మున్సిపాలిటీ పరిధిలోని 43 వ వార్డు డాక్టర్స్ కాలనీ శాఖ సమావేశం ఆదివారం పట్టణ కమిటీ సభ్యులు సర్దార్ అలీ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు పోరాటాలు నిర్వహించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం 11 సంవత్సరాలుగా ప్రజా సమస్యలను పరిష్కరించకుండా భావోద్వేగాలను రెచ్చగొడుతూ విధ్వంస పాలన కొనసాగిస్తుందన్నారు. అధికారంలో కి రావడానికి అక్రమ పద్ధతిలో బీహార్ రాష్ట్రంలో దళితులు మైనార్టీల ప్రతిపక్షాల ఓట్లను తొలగించిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 మాసాలు గడిచిన ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని అన్నారు. పట్టణంలోని ఇంటి స్థలం లేని నిరుపేదలకు ప్రభుత్వమే భూమిని కొనుగోలు చేసి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేసినారు. పట్టణంలో అర్హులైన వారందరికీ ఆసరా పెన్షన్ మంజూరు చేయాలని అన్నారు. ప్రభుత్వం మున్సిపాలిటీ ఎన్నికలు నిర్వహించకపోవడంతో ప్రజా సమస్యలు పరిష్కారం కావడం లేదని అన్నారు. పలు వార్డులలో రోడ్లు అధ్వానంగా తయారైనాయని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కోసం రోడ్లను త్రవ్వి వదిలేశారని అన్నారు. వెంటనే నల్లగొండ పట్టణంలో అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లను పునర్నిర్మాణం చేయాలని అన్నారు.



పట్టణ కమిటీ సభ్యురాలు తుమ్మల పద్మ, కుంభం కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి మహిళకు రూ. 2,500 రూపాయలు, కళ్యాణ లక్ష్మి ద్వారా లక్ష రూపాయలు, తులం బంగారం ఇస్తా అన్నారు అవి వెంటనే ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు కుంభం కృష్ణారెడ్డి, సర్దార్ అలీ, శాఖ సభ్యులు కుంభం లక్ష్మమ్మ, సల్లోజు విష్ణుమూర్తి, కత్తుల ముత్తయ్య, సాకే వెంకటేశ్వర్లు, కుమ్మరి వెంకన్న, గనిపెల్లి రాములు, కల్లట్ల వెంకన్న, సల్లూజ విష్ణుమూర్తి, వనజ, ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.




## పుట్టినరోజు సందర్భంగా బియ్యం పంపిణీ

*దేవరకొండ, ఆగస్టు 10, ప్రభాతవార్త :*



పట్టణంలో ఉన్న మహాలక్ష్మి శ్రీ వృద్ధాశ్రమంలో ఆదివారం భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్ర బిక్షపతి తన పుట్టినరోజు సందర్భంగా ఆ పార్టీ నాయకులతో కలిసి వృద్ధులకు 25 కేజీల బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకలు ఆడంబరంగా జరుపుకోకుండా పేదలకు సహాయం చేస్తే అందులో ఉన్న తృప్తి మరెందులోనూ ఉండదన్నారు. వృద్ధులకు సహాయం చేయడం సంతోషంగా ఉందన్నారు, ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నక్క వెంకటేష్ యాదవ్, వసుకుల సుధాకర్, కుంభం తిరుపతి గౌడ్, నేనావత్ అంజి నాయక్, రెడ్డి శంకర్, జెల్దా భాస్కర్, పులిజాల సురేందర్, ఎర్ర యాదయ్య, అనిల్ కుమార్ తదితరులు ఉన్నారు,

## మరో మారు తెరుసుకున్న సాగర్ ప్రాజెక్టు రేడియల్ క్రస్ట్ గేట్లు

### సాగర్ ప్రాజెక్టుకు కొనసాగుతున్న వరద ఉధృతి

### ప్రాజెక్టు 8 గేట్ల నుంచి పాల ధారల కృష్ణమ్మ పరుగులు

### ఇన్ ఫ్లో 65842,ఔట్‌ఫ్లో 110277, క్యూసెక్కుల గా ఉంది



**నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఆగస్టు 10** శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నాగార్జునసాగర్ ప్రాజెక్టు కృష్ణమ్మ పరుగులు తీస్తుంది, ఆదివారం ఉదయం ప్రాజెక్టు రెండు రేడియల్ క్రస్ట్ గేట్ల ద్వారా నీటి పారుదల శాఖ ఉన్నత అధికారులు నీటిని దిగువకు విడుదల చేశారు,ఈ ఏడాదిలో ప్రాజెక్టు గేట్లు రెండోసారి తెలుసుకున్నాయి,ప్రాజెక్టుకు వరద ఉధృతి కొనసాగుదుతుండడంతో సాయంత్రానికి 8 గేట్ల ను ప్రారంభించారు,ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో65842 క్యూసెక్కుల నీరు కొనసాగుతుండగా,ఔట్‌ఫ్లో 110277 క్యూసెక్కుల నీరు దిగువకు కొనసాగుతుంది ప్రాజెక్టు 8 క్రస్ట్ గేట్లు ఐదు అడుగుల మేరా ఎత్తి 64800 క్యూసెక్కుల నీరు విడుదలవుతుంది,ప్రాజెక్టు గేట్లు రెండోసారి తెలుసుకోవడంతో అందులో ఆదివారం వీకెండ్ కావడంతో సాగర్ లో పర్యాటకులు సందడి చేశారు,ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు,ఆదివారం సాయంత్రానికి పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కొనసాగుతుంది,ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతం 312 .0450 టీఎంసీలుగా ఉంది,సాగర్ నుంచి కుడి కాల్వ ద్వారా 6465,క్యూసెక్కులు,ఎడమ కాల్వ ద్వారా 7518,క్యూసెక్కులు,మెయిన్ పవర్ హౌస్ ద్వారా 29394, క్యూసెక్కులు ఎస్ఎల్‌బీసీ ద్వారా 1,800క్యూసెక్కులు,ల్ఎల్సీ నుంచి 300 క్యూసెక్కులు ప్రాజెక్టు డైరెక్టుగా 94194,క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు.

## కిరణ్ కుమార్ రెడ్డినీ కలిసిన గౌడ సంఘ నాయకులు

*ప్రభాతవార్త నకిరేకల్ ఆగస్టు10*



నకిరేకల్ మున్సిపాలిటీకి చెందిన గీతకార్మిక సహకార సంఘ భవన నిర్మాణానికి కావలసిన ఆర్థిక సహాయాన్ని మన పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డినీ త్వరగా ఇప్పించి భవన నిర్మాణం పూర్తి చేయుటకు సహకరించిగలరని మనవి చేయుటకు మనశాసన సభ్యుల వేముల వీరేశం ఆదేశాల మేరకు ఎం.పీనీ మర్యాద పూర్వకంగా మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్ గౌడ్ గీత కార్మిక సహకార సంఘ అధ్యక్షులు కొండ వెంకన్న గౌడ్, కలవడం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్మిక సహకార సంఘ ఉపాధ్యక్షులు చౌగోని వెంకన్న గౌడ్, కార్యదర్శి మల్లెబోయిన దశరథ, కోశాధికారి చౌగోని నాగయ్య గౌడ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## నందికొండ మున్సిపాలిటీలో ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం

### సమావేశంలో పాల్గొననున్న జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి,




**నాగార్జున సాగర్ ప్రభాతవార్త ఆగస్టు10** నాగార్జునసాగర్ నందికొండ మున్సి పాలిటీలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి ఆరోగ్య సంరక్షణ వ్యవస్థల మెరుగుపై అత్యవసర సమావేశం సోమవారం నిర్వహించనున్నారని మున్సిపల్ అధికారులు వెల్లడించారు, మున్సిపల్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, మధ్యాహ్నం 3:30 గంటలకు మున్సిపల్ కార్యాలయం,లో ఆరోగ్య సంరక్షణ వ్యవస్థల మెరుగుపై అత్యవసర సమావేశం ఏర్పాటు, చేయనున్నారు,ఈ సమావేశానికి పాల్గొననున్న అధికారుల బృందం,ఏ సి ఎల్ బి.సి



ఈ ఓ మరియు బృందం, నైస్, ఫౌండేషన్, ప్రతినిధులు,ఎంఎస్ఓ.పెద్దవూర, డి.ఎం హెచ్ ఓ,డిప్యూటీ డి.ఎం.హెచ్ ఓ.డి.సి హెచ్ ఎస్ డి.టి డి ఓ,డి.డబ్ల్యూ.ఓ.తహసీల్దార్,ఎంపి డి ఓ.ఎంసి.డి పిఆర్.ఓ. పాల్గొననునరని వెల్లడించారు.

## జే ఏం జే ఆధ్వర్యంలో ఘనంగా యూత్ ఫెస్ట్...

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఆగస్టు 10*

ఆగస్టు 8, 9 న కర్నూల్ జే యం జె సొసైటీ అధ్వర్యంలో 2025 యూత్ ఫెస్ట్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనేక మంది విద్యావేత్తలు, తత్వవేత్తలు పాల్గొని యువతకు కావలసిన సామాజిక, సాంకేతిక విషయాలను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వివరించారు. దీనిలో భాగంగా స్థానిక సెయింట్ జోసఫ్ పాఠశాల నుండి ప్రిన్సిపల్ రెవరెండ్.సిస్టర్ లలితా శ్యామల స్వయంగా తమ విద్యార్థులను పాల్గొనే విధంగా ప్రోత్సహించారు. అదేవిధంగా అక్కడ నిర్వహించిన పలు



పోటీల్లో విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను కనబరిచినట్లు అంతేకాక సాంస్కృతిక కార్యక్రమాల్లో ద్వితీయ బహుమతి పొందినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యా నికి ఉపాధ్యా యులకు, విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు పలువురు అభినందనలు తెలిపారు.

## రైతు బీమా కొరకు దరఖాస్తు చేసుకోవాలి ..

### ఇంచార్జ్ ఏవో ముని కృష్ణయ్య

**హాలియా ప్రభాతవార్త ఆగస్టు 10** కొత్తగా పట్టాదార్ పాస్ బుక్కులు పొందిన రైతులు రైతు బీమా కొరకు ఆగస్టు 13వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని అనుముల మండల ఇంచార్జ్ వ్యవసాయ అధికారి ముని కృష్ణయ్య ఆదివారం పత్రిక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకునే రైతు దరఖాస్తు ఫారం తో పాటు పట్టాదారు పాస్ బుక్, ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు జిరాక్సుతో దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. రైతులు జూన్ 5 వరకు పట్టాదారు పాసు పొందిన వారు మాత్రమే రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆధార్ కార్డులో 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వయస్సు ఉన్న రైతులు మాత్రమే బీమాకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## మూసి వాగును పరిశీలించిన ఆర్డీఓ కృష్ణారెడ్డి

బీబీనగర్, ఆగస్టు 10 (ప్రభాతవార్త):

వరుసగా కురుస్తున్న భారీ వర్షాలకు వరదల కారణంగా భువనగిరి డివిజన్ పరిధిలో అధికారులు అందుబాటులో ఉండాలని భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని బీబీనగర్ పోచంపల్లి వెళ్లే దారిలో రుద్రవెల్లి గ్రామ పరిధిలోగల మూసి వాగు వంతెన పై నుండి ఉధృతంగా ప్రవహించింది. ఆదివారం ఆర్డీఓ కృష్ణారెడ్డి ఉధృతంగా ప్రవహిస్తున్న వాగును పరిశీలించారు. వాగు పైపుల్లో ఇరుక్కున్న గుర్రపు డెక్క, చెత్త చెదారంను సిబ్బందితో తొలగించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ రెండు మూడు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భారీ వర్షాలకు మట్టి గోడలతో ఉన్న ఇల్లు కూలే పరిస్థితి ఉంటుంది కాబట్టి ప్రజలు అప్రమత్తంగా



ఉండాలని అన్నారు. భువనగిరి రెవెన్యూ డివిజన్ పరిధిలోని 12 తహసిల్దార్లు తమ సిబ్బందితో అందుబాటులో ఉండాలని అన్నారు. మండలాల పరిధిలో ఉన్న వాగులు, బ్రిడ్జిలపై ప్రమాద హెచ్చరిక బోర్డులు, బారికేడ్లు, సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు.

## భువనగిరి వార్త

## భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు

వలిగొండఆగస్టు 10 (ప్రభాతవార్త):



భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ప్రధాన కూడలి లో పైళ్ల శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మల వెంకటరెడ్డి, పల్సం రాజు, పబ్బు వెంకటరమణ, పబ్బు స్వామి, కళ్లెం మారయ్య, పోలేపాక సత్యనారాయణ, ఐటి పాముల సత్యనారాయణ, కొండూరు వెంకటేశం, కాసుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బోనమెత్తిన పల్లెలు

బీబీనగర్, ఆగస్టు10 (ప్రభాతవార్త):

డప్పు చప్పుళ్ళ మోతలు.. పోతరాజుల విన్యాసాలు.. శివశక్తుల పూనకాలు.. చిన్నారు కేరింతల మధ్య.. మట్టి కుండల్లో నైవేద్యాలు నెత్తిన పెట్టుకొని ఊరేగింపుగా అమ్మవారి ఆలయాలకు తరలివచ్చిన మహిళలతో బీబీనగర్ పరవశించింది. మండల కేంద్రంతో పాటు వెంకిర్యాల, భట్టు గూడెం, పాల్వాయిగూడెం, జంపల్లి, గుర్రాల దండి, గూడూరు, రహీమ్ ఖాన్ గూడా గ్రామ గ్రామాన బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. అమ్మవార్లకు కోళ్లు, పొట్టేళ్లు బలిఇచ్చి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడిపంటలు బాగా పండాలని, పిల్లా పాపలు సుఖసంతోషాలతో ఉండాలని మొక్కుకున్నారు. ఈ



క్రమంలోనే పలు ప్రధాన ఆలయాలకు నాయకులు చేరుకుని ప్రజలతో కలిసి వేడుకలు జరుపుకున్నారు. సాయంత్రం వివిధ సంఘాల ఆధ్వర్యంలో తొట్టెల ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు

## ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు

బొమ్మలరామారం ఆగస్టు 10 (ప్రభాతవార్త :



యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండల కేంద్రంలో ఘనంగా పోచమ్మ తల్లి గ్రామదేవతల బోనాల పండుగను చైర్మన్ పండుగ రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ప్రతి ఇంటి నుండి గ్రామ దేవతలకు బోనం సమర్పించారు గ్రామంలోని యువకులు అమ్మవార్లకు తొట్టెలను ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారికి కట్టి మొక్కులు తీర్చుకున్నారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై బుగ్గ శ్రీశైలం ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు......

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే పైళ్ళ జన్మదిన వేడుకలు

భువనగిరి రూరల్ ఆగస్టు 10 (ప్రభాతవార్త



:ప్రజా సేవకుడు, నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆదివారం పట్టణం లోని స్వయంభు గణపతి దేవాలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో బ్రెడ్, పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బాబు జగ్జీవన్ రావు చౌరస్తాలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి రక్తదానం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు ,మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, మాజీ జిల్లా రైతు సమన్వయ సమితి కన్వీనర్ కొలుపుల అమరేందర్, మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి,మాజీ జడ్పిటిసి బీరు మల్లయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు ఖాజా అజీముద్దీన్, నాయకులు ఇట్టబోయిన గోపాల్,ఎడ్ల సత్తి రెడ్డి, సురపల్లి రమేష్ , కంచి మల్లయ్య , కుశంగల రాజు, కదారి వినోద్, బల్గురి మధుసూదన్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, తుమ్మల పాండు , ఏక్బాల్ చౌదరి, తాడూరు బిక్షపతి, పుట్ట వీరేష్, డా "ర్యాకల శ్రీనివాస్, కాలేరు లక్ష్మణ్, ఖాజం, నర్సింగరావు, ఇస్మాయిల్, ముజీబ్, సుభాష్, శివ,నాగు, సూరజ్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్రాలదండిలో బోనాల వేడుకల్లో పాల్గొన్న శ్యామ్ గౌడ్

బీబీనగర్, ఆగస్టు 10 (ప్రభాతవార్త):



మండలంలోని గుర్రాల దండి గ్రామంలో ఆదివారం బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పిపిసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, గోపి నాయక్, నరసింహ్మ, లింగ నాయక్, కుమార్, మేకల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కాలనీ బోనాల వేడుకలు



బీబీనగర్, ఆగస్టు 10 (ప్రభాతవార్త):

మండల పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో పోచమ్మ బోనాల వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి అమ్మవారికి తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్,మాజీ ఉప సర్పంచ్ అక్బర్,మాజీ ఎంపీటీసీ నరేందర్ రెడ్డి,ఇందిరమ్మ కాలనీ అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్,పొట్ట వెంకటేష్,మీసాల మధు,పొట్ట సత్యనారాయణ, వల్లపు నరసింహ్మ, లక్ష్మణ్,రాము యూత్ కాంగ్రెస్ నాయకులు పెంచికల శ్రీకాంత,మంగ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సంజీవయ్య కాలనీలో బోనాల వేడుకలు

బీబీనగర్, ఆగస్టు 10 (ప్రభాతవార్త):



మండల కేంద్రంలోని సంజీవయ్య కాలనీలో బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్, ఉప్పలాంచి శ్రీకాంత్, మంగ అశోక్, సంఘం అధ్యక్షులు పొట్ట నరసింహ్మ, పొట్ట వెంకటేశ్వర్లు, పొట్ట నవీన్ కుమార్, పొట్ట పక్కిర పొట్ట మహేష్, పొట్ట వెంకటేష్, మీసాల మధు, పొట్ట ఎల్ల స్వామి, తిక్క నరేష్, పొట్ట భాస్కర్, పొట్ట రాజు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెర్లలో వనభోజనాలు

ఆత్మకూరు(ఎం), ఆగస్టు 10 (ప్రభాతవార్త):



మండలంలోని పల్లెర్ల గ్రామంలో వనభోజనాలు కార్యక్రమాన్ని ఆదివారం నిర్వ హించారు. గ్రామంలో అందరు ఐకమత్యంగా ఈ వనభోజనాలకు వెళ్లారు. అందరు ఊరి బయట చెట్లకింద భోజనాలు చేసుకుని ఆటలు పాటలతో సరదాగా గడిపారు. సాయంత్రం ఇళ్లకు చేరుకున్నారు. ఏటా ఒకసారి గ్రామ దేవతలకు పూజలు చేసి ఇలా వనభోజనాలకు వెళ్తామని, ఇలా చేస్తే గ్రామంలో పాడిపంటలు బాగా పండి అందరమూ సుఖ సంతోషాలతో ఉంటామని ఆ గ్రామస్థులు తెలిపారు. వనభోజనాలకు వెళ్లిన గ్రామస్తులు ఎడ్ల సాయిబాబా, అనిత, కొమ్ము రమేష్, అనిత, కొమ్ము మచ్చ గిరి, అనిత, కొమ్ము రాజు, సుచరిత తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ వార్త

# బీసీ బిల్లును అమలు చేయాలని సిపిఎం ధర్నా

మిర్యాలగూడ. ఆగస్టు 10 ప్రభాతవార్త

బీసీ బిల్లును వెంటనే అమలు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం సిపిఎం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించి మాట్లాడారు. అసెంబ్లీలో ఆమోదం పొందిన బీసీ బిల్లును కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఆమోదించి చిత్తశుద్ధి చాటుకోవాలన్నారు. బీసీ బిల్లులో ముస్లిం, మైనార్టీలకు పది శాతం రిజర్వేషన్లను పొందు పరచడాన్ని సాకుగా చూపి బిల్లును వ్యతిరేకించడం సరైందికాదన్నారు. బీసీ రిజర్వేషన్ సాధనకు అన్ని పార్టీలు మద్దతు తెలపాలని, ప్రభుత్వాలు ద్వంద వైఖరిని వీడి, స్థానిక సంస్థల ఎన్నికల్లో బిల్లు అమలుకు వత్తిడి పెంచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రవి నాయక్, శశిధర్ రెడ్డి,




వినోద్ నాయక్, అయూబ్, సీనియర్ నాయకులు గాదె పద్మ, నాయకులు కోడిరెక్క మల్లయ్య, గోవర్ధనా,పిల్లుట్ల సైదులు,ఊర్మిళ, కరిమున్నిసా పాపిరెడ్డి, కరీం,నాగుల్ హుస్సేన్, వాదూద్, లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మకు బోనాలు

మిర్యాలగూడ. ఆగస్టు 10 ప్రభాతవార్త



మిర్యాలగూడ మండలం పరిధిలోని అవంతిపురం గ్రామం లో ఆదివారం గ్రామ దేవత ముత్యాలమ్మకు గ్రామస్తులు బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామంలోని ఆడపడుచులంతా నెత్తి పై బోనమెత్తగా సామూహిక వన భోజనాలు చేశారు. పవిత్ర శ్రావణ ఆదివారం పురస్కరించుకొని అమ్మవారికి చీరలు గాజులు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు

## విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలి

మిర్యాలగూడ ఆగస్టు 10 ప్రభాతవార్త

రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థుల హాజరు పెంచాలని మండల ప్రత్యేక అధికారి జిల్లా సహకార అధికారి పత్యా నాయక్ పేర్కొన్నారు. తెలంగాణ గిరిజన బాలికల పాఠశాల గిరిజన సంక్షేమ హాస్టళ్లను ఆకస్మికంగా తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్లు, స్టోర్ రూమ్, వంటగది లను పరిశీలించి తాజా కూరగాయలు, పరిశుభ్రమైన ఆహార పదార్థాలు మాత్రమే విద్యార్థులకు అందించాలని తెలిపారు. మూత్రశాలలు మరుగుదొడ్లు ప్రతిరోజు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బంది సమయపాలన పాటించే విధంగా ప్రిన్సిపాల్ గారు బాధ్యత తీసుకోవాలని తెలిపారు. పాఠశాలలో అపరిశుభ్ర వాతావరణం కనబడితే సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రెసిడెన్షియల్ పద్ధతిలో నిర్వహించబడే



పాఠశాలలో విద్యార్థులకు సెలవులు ఇవ్వకూడదని 100 శాతం హాజరు ఉండే విధంగా చూడాలని ఆదేశించారు. హాస్టల్ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి అభ్యసన సామర్థ్యాలు పెంపొందింప చేయుటకు వార్డెన్లు బాధ్యత వహించాలని తెలిపారు.

## ఘనంగా బోనాలు పండుగ

.మోతె ఆగస్టు 10 ప్రభాతవార్త.



.మండల కేంద్రంతో పాటు, మామిళ్లగూడెం, కరక్కాయలగూడెం, విభలాపురం ఉర్లుగొండ,సర్వారం, తదితర గ్రామాలలో ముత్యాలమ్మ బోనాల పండుగను ఆయా గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో వండిన బోనాలను ఎత్తుకొని డప్పు వాయిద్యాలతో ఊరేగింపుతో బొడ్రాయి వద్దకు చేరుకుని పసుపు కుంకుమలతో పూజలు చేసిన అనంతరం ముత్యాలమ్మ అమ్మవారి ఆలయానికి ప్రదర్శనగా వెళ్లి బోనాలు సమర్పించుకొని తమ మొక్కులు చెల్లించుకున్నారు. తదనంతరం అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించి ముత్యాలమ్మ తల్లికి పసుపు, కుంకుమలతో చీరలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలతో పాటు మహిళలు, యువతులు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముత్యాలమ్మ బోనాలు

తిరుమలగిరి ఆగస్టు 10 ప్రభాతవార్త



తిరుమలగిరి మండలంలోని తాటిపాముల గ్రామంలో శ్రావణమాసం ఆరంభం నుండి చివరి దశ వరకు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా భక్తి శ్రద్ధలతో జరుపుకునే బోనాల పండుగలో భాగంగా,ఆదివారం తాటిపాముల గ్రామంలో పలహార బండ్ల ఉత్సవాన్ని ఆధ్యాత్మిక ఉత్సాహంతో బోనాల పండుగ వేడుకల సబ్యులు,బంధుమిత్రులు అందరూ ఉత్సవంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.చిన్నారుల నుండి పెద్దల వరకు అమ్మవార్ల పలహార బండ్ల అలంకరణలను చూసి మురిసిపోయారు.ఎద్దుల బండ్లు, ట్రాక్టర్లు, కార్లు ఆకర్షణీయంగా ముస్తాబు చేసి, బొడ్రాయి బజార్,హనుమాన్ బజార్,కొత్త బస్టాండ్,అంబేద్కర్ బజార్,చర్చి కాలనీ,ముత్యాలమ్మ దేవాలయం,పాత బస్టాండ్,బయన్న దేవాలయం వంటి వీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లి,వేడుకను ఘనంగా నిర్వహించారు.

## మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు

బీబీనగర్, ఆగస్టు 10 ప్రభాతవార్త:



భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో గెస్ట్ హౌస్ లో పైళ్ల శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, మాజీ రైతు బంధు మండల అధ్యక్షులు బొక్క జైపాల్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గాదె నరేందర్ రెడ్డి, చెంగల వెంకట కిషన్ రావు, ఆకుల ప్రభాకర్, మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శి రావుమల్ల శ్రీనివాసులు, చింతల సుదర్శన్ రెడ్డి, మండల సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షులు మంచాల రవికుమార్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఆల్వ మోహన్ రెడ్డి, మాజీ డైరెక్టర్ చీర ఐలయ్య, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మల్ల గారి శ్రీనివాస్ గుప్తా, నాయకులు గోరుకంటి బాలచందర్, పిట్టల అశోక్, గాదె కవిత, కొలను దేవేందర్ రెడ్డి, జి. లక్ష్మీ నారాయణ, మంచాల నరహరి, శివకుమార్, సత్యనారాయణ, రమేష్ గౌడ్, రామకృష్ణ, సోం రమేష్, మిట్టు, శ్రీశైలం, మురళి, శ్రీనివాస్, భాస్కర్, రాజ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## సాయి యాదాద్రి సేవా ఆశ్రమంలో రక్షా బంధన్ వేడుకలు


చౌటుప్పల్, ఆగస్టు 10 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలం పెద్దకొండూరులోని సాయి యాదాద్రి సేవా ఆశ్రమంలో భజరంగ్ దళ్ కార్యకర్తలు రక్షా బంధన్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా బజరంగ్ దళ్ జిల్లా కో-కన్వీనర్ గోగు రవి, మలిగె ఉదయ్, మలిగె మనోజ్, పావని సాయి, మలిగె హేమంత్‌కుమార్, పెడికంటి గణేష్‌ల ఆధ్వర్యంలో ఆశ్రమంలోని ఆశ్రమం పొందుతున్న వారికి రాఖీలు కట్టి వేడుకలను నిర్వహించారు.



## ఈనెల 13న రైతు బీమా లాస్ట్ డేట్

తిరుమలగిరి ఆగస్టు 10 ప్రభాతవార్త



జూన్ 5 వరకు పట్టాదారు పాస్ బుక్ పొందిన రైతులందరూ ఈ నెల ఈనెల 13వ తారీకు వరకు రైతు బీమా అప్లై చేసుకోవాలని తిరుమలగిరి మండలం వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు తెలిపారు 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వరకు ఉన్న రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు మామిడాల మరియు తొండ రైతు వేదికల వద్ద సంబంధిత రైతులు పట్టాదారు పాస్ పుస్తకం రైతు ఆధార్ కార్డు నామిని ఆధార్ కార్డుతో మా ఏఈఓ దగ్గర సంప్రదించాలని ఆయన సూచించారు

## బోనమెత్తినమాజీ మున్సిపల్ చైర్మన్

తిరుమలగిరి ఆగస్టు 10 ప్రభాతవార్త.



తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదో వార్డులో అనంతరం గ్రామంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ చాగంటి అనసూయ రాములు ఆదివారం నాడు గ్రామ దేవతలైన ముత్యాలమ్మకు బోనము సమర్పించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా పడి రైతులకు అన్ని పంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని వేడుకున్నట్టు ఆమె చెప్పారు.

## ఘనంగా ముత్యాలమ్మ జాతర

**హుజూర్ నగర్ రూరల్, ఆగస్టు 10,ప్రభాతవార్త :**



మండల పరిధిలోని లక్కవరం గ్రామంలో ప్రతి ఏటా నిర్వహించే ముత్యాలమ్మ జాతరను ఆదివారం ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా భక్తులు తెల్లవారుజామున నుండి ముత్యాలమ్మ దేవాలయానికి చేరుకొని మొక్కలను చెల్లించుకున్నారు. మహిళా భక్తులు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి పూజలు నిర్వహించారు. పోతురాజు



వేషధారణతో కన్నుల పండుగగా జాతర అంగరంగ వైభవంగా గ్రామస్తులు జరుపుకున్నారు. అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేయడంతో ముత్యాలమ్మ జాతర ప్రశాంత వాతావరణంలో జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చామకూరి గురుపాదం , ఎడ్ల కోటిరెడ్డి ,బడిశా నాగార్జునసాగర్, చామకూరి మధు ,మైల గురవయ్య, మన్యం నరసయ్య, నాగయ్య, కృష్ణ , సైదులు ,గోపి ,సతీష్ ,ముఖేష్, శివి ,రవితేజ, వెంకన్న, పుల్లయ్య ,జగన్నాథం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సాంప్రదాయ సిద్ధంగా ముత్యాలమ్మ పండగ

**భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి బోనాలు సమర్పించిన మహిళలు**

**నేరేడుచర్ల,ఆగస్టు 10,ప్రభాతవార్త:**




నేరేడుచర్ల పట్టణంలో ఆదివారం ముత్యాలమ్మ తల్లి పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో సంప్రదాయ సిద్ధంగా ఘనంగా జరుపుకున్నారు. ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో గ్రామ దేవత ముత్యాలమ్మ అమ్మవారి పండుగను నిర్వహించే కార్యక్రమంలో భాగంగా పాత నేరేడుచర్ల,శివాజీ నగర్,నరసయ్యగూడెం,రామాపురంలలలో ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో ముత్యాలమ్మ, బంగారు మైసమ్మ,దాళం బాలమ్మ, కోట మైసమ్మ లతో పాటు బొడ్రాయికి ప్రత్యేకపూజలునిర్వహించారు.డప్పుల వాయిద్యాల నడుమ మహిళలు బోనాలు ఎత్తి అమ్మవారి గుడి దగ్గరికి ఆటపాటలతో చేరుకొని బోనం నైవేద్యంగా అమ్మవారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.అనంతరం అమ్మవారికి చీరలు పెట్టి, కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించి,పోతురాజు ముందు కోడిపుంజులను కోశారు. దీర్ఘకాలికంగా వస్తున్న ఈ ఆచారాన్ని గ్రామ ప్రజలు పాటిస్తూ సాంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు. తమ కుటుంబ సభ్యులందరూ ఆయురారోగ్య ఆరోగ్యాలతోఉండాలని,వర్షాలు బాగా రావాలని, పంటలు బాగా పండాలని, సంతోషాలతో ఉండాలని ప్రజలు అమ్మవారిని వేడుకున్నారు. ముత్యాలమ్మ పండుగ సందర్భంగా బంధువు లు ఆడపడుచుల రాకతో పట్టణంలో సందడి నెలకొంది. అనంతరం పలువురు వనభోజనాలు వెళ్లి కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉల్లాసం గా ఉత్సాహంగా గడిపారు.స్థానిక వివిధ పార్టీల రాజకీయ నాయకులు గ్రామ పెద్దలు తదితరులు ఈ పండుగ విజయవంతానికి సహాయ సహకారాలు అందించారు.

## అల్లం ఉమారాణి మొదటి వర్ధంతి

**నివాళులర్పించిన నాయకులు**

**హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్ట్ 10 ప్రభాతవార్త:**



ఉమ్మడి నల్లగొండ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లం ప్రభాకర్‌రెడ్డి సతీమణి దివంగత అల్లం ఉమారాణి మొదటి వర్ధంతి కార్యక్రమం ఆదివారం పట్టణంలోని వివిఎం పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఉమారాణి మరణించి ఏడాది గడిచిపోయినా ఆమె జ్ఞాపకాలు ఇంకా సజీవంగానే ఉన్నాయని ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి తెలిపారు. భగవంతుడు ఆమెకు స్వర్గప్రాప్తి కలగజేయాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ప్రభాకర్‌రెడ్డితో మాట్లాడి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి నాయకులు ఈడ్పుగంటి సుబ్బారావు,ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగ న్నగౌడ్,మాజీ జడ్పీటిసి బచ్చలకూరి మట్టయ్య,సైదామేస్త్రి, వల్లపుదాసు కృష్ణగౌడ్, చింతాబాబు మాదిగ,ఉప్పల గోపాలకృష్ణమూర్తి, కృష్ణబాబు, చింతకాయల సైదులు, ఊట్కూరి రాజు, కోలపూడి యోహాన్,కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల కుటుంబాలకు ఉచితంగా వైద్యం,ఉన్నత విద్య అందించాలి

**గరిడేపల్లి, ఆగస్ట్ 10,ప్రభాతవార్త :**



వెల్ఫేర్ బోర్డు కార్డు ద్వారా నిరుపేద కార్మిక కుటుంబాలకు ఉచితంగా వైద్యం,వారి పిల్లలకు ఉన్నత విద్యను అందించాలని గరిడేపల్లి భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. గరిడేపల్లి లో ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ, నిరుపేద కార్మిక కుటుంబాలు అనారోగ్యాలకు గురైనప్పుడు చికిత్స కోసం అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని తెలిపారు. కార్మిక కుటుంబాల వ్యక్తులకు జబ్బు చేస్తే ప్రైవేట్ ఆస్పత్రులలో వైద్యాన్ని అందించే అవకాశం లేకుండా పోతుందన్నారు. కార్మిక కుటుంబాలలో ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు ప్రైవేట్ ఆస్పత్రుల్లో కూడా ఉచితంగా వైద్యాన్ని అందించే విధంగా పాలకలు కృషి చేయాలని కోరారు. కార్మికుల కుటుంబాల్లో ఉన్న పిల్లలకు ఉన్నత విద్యను ఉచితంగా అందించడమే కాకుండా వారికి ఉచిత శిక్షణ ఇచ్చి ఉపాధి, ఉద్యోగ అవకాశాలను కల్పించాలని కోరారు. దీంతోపాటు కార్మిక కుటుంబాలలో పెద్ద వయసు ఉన్నవారికి కూడా ఉపాధి అవకాశాలను కల్పించి వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. వెల్ఫేర్ బోర్డు ద్వారా కార్మిక కుటుంబాలకి అందిస్తున్నటువంటి నిధులు పెంచాలన్నారు. వెల్ఫేర్ బోర్డు కార్డు లేని కార్మికులను గుర్తించి నూతన కార్డులను ఇప్పించాలని కోరారు. కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న కార్మికులకు వేలి ముద్రలు సరిగ్గా పడకపోవడంతో కొత్త కార్డులు రాక పాతవారికి రెన్యువల్ నిలిచిపోతున్నాయని తెలిపారు. వేలిముద్ర వేసే విధానాన్ని రద్దుచేసి ప్రత్యామ్నాయ చర్యలతో వెల్ఫేర్ బోర్డు కార్డులను కార్మికులకు అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. వెల్ఫేర్ బోర్డు కార్డు రెన్యువల్ లేకుండా శాశ్వత కార్డుగా గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1వ తేదీన నిర్వహించే జిల్లా మూడవ మహాసభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఘనంగా గంగమ్మ జాతర

**హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్ట్ 10 ప్రభాతవార్త:**





హుజూర్‌నగర్ పట్టణంలోని గోవిందపురం ఊరచెరువు కట్ట వద్ద ఉన్న గంగమ్మతల్లి జాతర ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శనివారం నూతనంగా నిర్మించిన గంగమ్మ గుడి పునః ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించి మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని బిందెలతో నీళ్లు,పాలు తెచ్చి అభిషేకం నిర్వ హించారు. అలాగే ఆదివారం యాదవ సోదరులు పెద్ద ఎత్తున గంగమ్మ తల్లి జాతర సందర్భంగా గజ్జెలు ధరించిన దుస్తులతో, డప్పుచప్పుళ్లతోపాటు మ హిళలు పెద్ద ఎత్తున బోనాలతో ఊరేగింపుగా వచ్చి వారి కులదైవం పెద్దమ్మ తల్లి, గంగమ్మ తల్లుల వద్ద బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. యాదవ పెద్ద జక్కుల నరేందర్ తొలిబోనం సమర్పించగా పోతురాజులకు యాటపోతులు, కోడిపుంజులు బలి ఇచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో యాదవ పెద్దలు, నాయకులు జక్కుల వెంకయ్య, జక్కుల మల్లయ్య, గొట్టె వెంకట రామయ్య,జక్కుల వీరయ్య, జక్కుల నరేందర్, జక్కుల నాగేశ్వరరావు, జక్కుల శంభయ్య, కోడి ఉపేందర్ యాదవ్, యల్లావుల రాములు, రమేష్, గొల్లగోపు నవీన్, జడ అంజియాదవ్, చక్రాల వెంకటేశ్వర్లు, యల్లావుల వీర య్య,గడ్డం చినవీరయ్య, జడ వెంకన్న, గొట్టె నాగరాజు, యల్లావుల సైదయ్య, యల్లావుల రాము,పేరబోయిన నర్సింహ,రామకృష్ణ,బంబోతు వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.




## హర్‌ఘర్ తిరంగా యాత్ర జయప్రదం చేయాలి

**హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్ట్ 10 ప్రభాతవార్త:**



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు రాబోవు స్వతంత్ర్య దినోత్సవంను పురస్కరించుకొని హర్‌ఘర్ తిరంగా, తిరంగా యాత్రలను విజయవంతం చేయాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు కొండా హరీష్‌గౌడ్, రాష్ట్ర నాయకులు బొలిశెట్టి కృష్ణయ్యలు పిలుపునిచ్చారు.ఆదివారం హుజూర్‌నగర్ పట్టణంలో ని బిజెపి కార్యాలయంలో జరిగిన బిజెపి నాయకుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ హర్‌ఘర్ తిరంగా, తిరంగా యాత్రలలో భాగంగా ప్రతి ఒక్కరు జాతీయ జెండాను తమ ఇండ్ల మీద ఎగురవేసి జాతీయత ప్రదర్శించడమేగాకుండా పహల్గాం ఉగ్రదాడి నిరసన తెలుపుతూ అలాగే సరిహద్దుల్లో దేశానికి కాపలా కాస్తున్న సైనికులకు అండగా మనోధైర్యాన్ని ఇస్తూ మద్దతు తెలపాలన్నారు. ప్రతి వాడ, గ్రామంలో తిరంగా యాత్రలు నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా నాయకులు ధేనుమకొండ రామరాజు, నాయకులు గుండా గోపి,గుండా నాగరాజు, బల్వంత్‌సింగ్, సాదనాల నాగరాజు,కనకయ్య,పోతురాజు విజయ్, గండూరి నర్సింహా రావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఈ నెల 25 న బూరుగడ్డలో కనకదుర్గ అమ్మవారి జాతర

**హుజూర్‌నగర్ రూరల్,ఆగస్టు10,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో ఈ నెల 25న కనకదుర్గ అమ్మవారి జాతరను నిర్వహించేందుకు గ్రామ పెద్దలు నిర్ణయించారు. ఆదివారం గ్రామపెద్దల సమావేశం గ్రామంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనకదుర్గ అమ్మవారి జాతరను ఘనంగా నిర్వహించేందుకు గ్రామంలోని ప్రతి ఇంటికి రూ. 200 లు చందాగా ఇవ్వాలని నిర్ణయించారు.ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అరుణ్ కుమార్ దేశ్ముఖ్, బూరుగడ్డ దేవాలయం చైర్మన్ యరగాని గురవయ్య, అలీ, అయోధ్య, కాశయ్య ,సైదులు, వెంకటేశ్వర్లు, వెంకటేష్, వెంకన్న, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి

**గరిడేపల్లి,ఆగస్ట్ 10,ప్రభాతవార్త :**



బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షంతో కలిసి పోరాడాలని మండల సిపిఎం కార్యదర్శి షేక్ యాకుబ్ కోరారు. మండలంలోని అబ్బిరెడ్డిగూడెం గ్రామంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ల చట్టబద్ధత కోసం రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లాలని ఆయన కోరారు. రాష్ట్రంలో బీసీలకు స్థానిక సంస్థలు, విద్య, ఉద్యోగాల్లో 42 రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టబద్ధత కోసం ప్రభుత్వం ఒంటరిగా కాకుండా అఖిలపక్ష పార్టీలతో కలిసి ఢిల్లీకి వెళ్లి పోరాటం చేయాలని కోరారు. రాష్ట్రంలోని వివిధ రాజకీయ పార్టీలు మాటలు చెప్పకుండా బీసీ బిల్లు చట్టబద్ధత కోసం కలిసి ఉద్యమించాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విధంగా ఆర్డినెన్స్ తీసుకురావడాన్ని సిపిఎం పార్టీ స్వాగతిస్తుందని తెలిపారు. దీనికోసం అన్ని రాజకీయ పక్షాల మద్దతును పొందాలని కోరారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం మాయమాటలు చెప్పి బీసీలను మోసం చేస్తుందని విమర్శించారు. మోడీ చాయ్ వాలా అని చెప్పుకుంటూ బీసీలను నయవంచన చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో నిమ్మల సైదులు, దస్తగిరి, హుస్సేన్, వీరస్వామి, చరణ్, వీరమ్మ, రత్నం, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్టలో ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్... మద్యం తాగి వాహనాలు నడిపితే ఇక జైలుకే



యాదగిరిగుట్ట, ఆగష్టు 10 ప్రభాతవార్త

యాదగిరిగుట్ట పట్టణంలో యత్రికులు ఉంటారని మద్యం త్రాగి డ్రైవింగ్ చేసి ప్రాణాలతో చెలగాటలాడొద్దని యాదగిరిగుట్ట ట్రాఫిక్ సీఐ కృష్ణ తెలిపారు. యాదగిరిగుట్ట శివారులో డ్రంకన్ డ్రైవ్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన సందర్భంగా మాట్లాడారు. మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడం తీవ్రమైన నేరమని, డ్రైవర్ ప్రాణాలను మాత్రమే కాకుండా రహదారిపై ఇతరులకు కూడా ముప్పును కలిగిస్తుందన్నారు. రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం మద్యం తాగి వాహనాలు నడపడమే నని, మద్యం సేవించి రోడ్డుపై వాహనం నడుపుతున్న వ్యక్తిని ఖీడ్రంక్ అండ్ డ్రైవ్ఖీ కేసుగా వర్గీకరిస్తారని చెప్పారు. వ్యక్తి వాహనంపై పూర్తి నియంత్రణను కలిగి లేనందున మద్యం సేవించి డ్రైవ్ చేయడం ట్రాఫిక్ ఉల్లంఘనగా పరిగణిస్తామన్నారు . రక్తంలో ఆల్కహాల్ ఉందో లేదో నిర్ధారించడానికి బ్రీత్ అనలైజర్ చేస్తామని, మద్యం అనుమతించదగిన పరిమితిని మించి ఉంటే ఖీడ్రంక్ అండ్ డ్రైవ్ఖీ కేసు నమోదు చేస్తున్నట్లు, ఈ ప్రమాదాన్ని అరికట్టడానికి ప్రభుత్వం కఠినమైన ట్రాఫిక్ నియమాలు, నిబంధనలు అమలు చేసారని తెలిపారు. డ్రంక్ ఎందుకు డ్రైవ్ లో 11 ద్విచక్ర వాహనాల దారులు డ్రంకన్ డ్రైవ్ లో ఎస్ నమోదు అయినట్లు చెప్పారు. ఈ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో సీఐ యేలాగొండ కృష్ణ, ఎస్ఐ టి.దేవేందర్, ఎస్ కె. సలీం, పీసీ నరేష్, శ్రీధర్,శ్రీనివాస్ రెడ్డి,కె నితిన్ లు పాల్గొన్నారు.

## వైభవంగా పోచమ్మ తల్లి బోనాల పండుగ



తుర్కపల్లి, ఆగస్టు 10 ప్రభాత వార్త

త్తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో ఆదివారం పోచమ్మ తల్లి బోనాల పండుగను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా



గ్రామంలోని మహిళలందరూ డప్పు చప్పులతో అంగరంగ వైభవంగా బోనాలను పోచమ్మ తల్లికి సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. ఉదయం బొడ్రాయికి ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంత్రం బోనాల పండుగను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పలుగుల నవీన్ కుమార్ ,పలుగుల అమరేందర్, శ్రీనివాస్, పలుగుల వెంకటేశ్వర్లు, పలుగుల పవన్, పలుగుల సత్యం, పలుగుల మల్లేశం, పలుగుల రజిని కుమార్, బిక్షపతి, పలుగుల మధు, గోనె రవి, శ్రీనివాస్, పలుగుల ప్రతాప్, పలుగుల భూపాల్, పలుగుల ప్రకాష్, పలుగుల వంశస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## మహిళలను కోటీశ్వరులు చేసే కార్యక్రమానికి శ్రీకారం

రాజాపేట, ఆగస్టు 10 ప్రభాతవార్త

ప్రభుత్వం సెర్ప్ ద్వారా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే ఉద్దేశం తో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది.సంఘాలలో లేని మహిళలను కొత్త సంఘాల్లో చేర్చడం,ఒకవేళ తక్కువ సభ్యులు ఉన్నట్లయితే వేరే సంఘాలలో వారిని చేర్పించడం నిర్వహించారు. వృద్ధాప్య సంఘాలను (60 సంవత్సరాల పై బడిన వారిని )ఏర్పాటు చేయడం,వికలాంగుల సంఘాలను (260 సంవత్సరాల వారిని ) ఏర్పాటు చేయడం, కిశోర బాలికల సంఘాలను (1518సంవత్సరాలు )వీటికి సంబంధించిన వివరములు ఈ రోజు నుండి 11వ తేదీ సోమవారం రోజున జిల్లాస్థాయిలో ఏపి యం లకు, సీసీలకు, మండల సమాఖ్య ఓబీలకు వీటి మీద శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తారు.12వ, తేదీ రోజున మండల సమాఖ్యలో వివోఏలకు, వివో ఓబి లకు శిక్షణ కార్యక్రమం ఉంటుందని రాజపేట ఏపిఎం మురారి తెలిపారు.అలాగే 13, 14వ తేదీలలో గ్రామాలలో అన్ని వివోలలో ఎస్ఐజి లీడర్లకు, విలేజ్ లెవల్ లో ఉన్న బుక్ కీపర్లకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసుకోవాలని, 15వ, తేదీ నుండి 21వ తేదీ వరకు సంఘాలలో లేని వారిని సంఘాలు ఏర్పాటు చేయాలని, అందులో మహిళా సంఘాలు వృద్ధాప్య సంఘాలు వికలాంగుల సంఘాలు కిశోర బాలికల సంఘాలు అన్నింటిని కొత్తగా బ్యాంకు నందు ఏర్పాటు చేయాలని చెప్పారు.వీటన్నింటిని ఆగస్ట 30వ, తేదీ లోపల అన్నింటిని కూడా సెర్ప్ లో లాగిన్ లో ప్రొఫైల్ ఎంట్రీ ఆన్లైన్ అయ్యే విధంగా చూడాలన్నారు.సిద్ధం చేసిన అన్ని సంఘాలకు బ్యాంకు లింకేజు రివాల్వింగ్ ఫండ్ సిఐఎఫ్ మొదలైనవి ఎలిజిబులిటీ ఉన్నవారిగా ప్రతి ఒక్కరికి ఇప్పించే విధంగా ఇస్తామని ఏపీఎం మురారి తెలిపారు.

## రైతు బీమా పథకానికి దరఖాస్తుల స్వీకరణ

రాజాపేట, ఆగస్టు10 ప్రభాతవార్త

రైతు బీమా పథకానికి దరఖాస్తులను స్వీకరించనున్నట్లు యాదగిరిగుట్ట డివిజన్ ఏడిఏ శాంతినిర్మాల తెలిపారు. ఆదివారం ఆమె రాజపేట మండల వ్యవసాయ అధికారిని పద్మజ ఏఈఓ లతో కలిసి విలేకరులకు వివరాలు తెలిపారు. 5 జూన్ 2025 నాటికి పట్టా పాసుపుస్తకాలు పొందిన రైతులు రైతు బీమా పథకానికి అర్హులని దరఖాస్తు చేసుకోవాలని కోరారు. రైతులు దరఖాస్తు పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, నామిని ఆధార్ కార్డు జిరాక్స్ లను జతచేసి వ్యవసాయ శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వయసులోపు రైతులు అర్హులని, 14 ఆగస్టు 1966 నుండి 14 ఆగస్టు 2007 లోపు పుట్టిన రైతులై ఉండాలని తెలిపారు. అర్హులైన రైతులు ఈ నెల 13వ, తేదీలోగా స్వయంగా వ్యవసాయ శాఖ కార్యాలయంలో దరఖాస్తు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల వ్యవసాయాధికారిని పద్మజ ఏఈఓ లు పాల్గొన్నారు.

## పల్లె సంతోష్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న గొంగిడి

రాజపేట, ఆగస్టు 10 ప్రభాతవార్త



రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్ జన్మదిన వేడుకల్లో మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్రెడ్డి పాల్గొన్నారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో పల్లె సంతోష్ గౌడ్ కేక్ కట్ చేయగా మహేందర్ గౌడ్ శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. గౌడ్కు పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు శాలువాలతో సత్కరించారు.

## యాదగిరికొండ పైన భక్తుల రద్దీ

యాదగిరిగుట్ట ఆగష్టు 10 ప్రభాతవార్త



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయానికి భక్తుల రద్దీ పెరిగింది. ఆదివారం సెలవు రోజు కావడంతో ఆలయ పరిసరాలన్ని భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఆలయ పరిసరాలు ఎటుచూసినా భక్తులే దర్శనమిచ్చారు. శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దర్శనానికి క్యూలైన్లో భక్తులు బారులు తీరారు. ఆలయంలో అభిషేక పూజలు, నిత్య కల్యాణాల్లో భక్తులు పాల్గొన్నారు. స్వామివారి ఉచిత దర్శనానికి 2 గంటల సమయం, ప్రత్యేక ప్రవేశ దర్శనానికి గంట సమయం పడుతుంది




## విజయవాడ కనకదుర్గమ్మ తల్లిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ బీర్ల

యాదగిరిగుట్ట, ఆగస్టు 10 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడ కనకదుర్గమ్మ తల్లిని ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.. ఆలయ అర్చకులు బీర్ల అయిలయ్య కి ప్రత్యేక స్వాగతం పలికి, దర్శనం అనంతరం ప్రత్యేక ఆశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు అమ్మవారి ప్రసాదాన్ని బీర్ల అయిలయ్య కి అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు బీర్ల అయిలయ్య తెలిపారు.

## రాజపేటలో బోనమెత్తిన పద్మశాలి కులస్తులు..



. రాజపేట, ఆగస్టు 10 ప్రభాతవార్త

మండల కేంద్రమైన రాజాపేట లోని పద్మశాలి కులస్తులు ఆదివారం బోనాల పండుగ ఉత్సవాన్ని జరుపుకున్నారు. గ్రామంలోని మూడు వాడలలో ఉన్న పద్మశాలి కులస్తులు ఒకేసారి బోనాలు పండుగ చేసుకోవడం కన్నుల పండుగతో పాటు చూడముచ్చటగా కనిపించింది. డప్పు చప్పులతో ఊరేగింపుగా మహిళలు నెత్తిన బోనం పెట్టుకొని గడికోటలోని పోచమ్మ అమ్మవారికి బోనం నైవేద్యం సమర్పించారు. గ్రామంలోని పలు గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. బోనాల పండుగ సందర్భంగా వివిధ ప్రాంతాలలో పట్టణాల్లో నివసిస్తున్న రాజపేట పద్మశాలి కులస్తులు, కుటుంబ సభ్యులు బంధువులు వచ్చి ఈ పండుగలో పాల్గొన్నారు. మడితో వండిన నైవేద్యాన్ని బోనములో ఏర్పాటు చేసి అమ్మవారికి సమర్పించారు. కోరిన కోరికలు తీరిన పలువురు మొక్కలు చెల్లించుకున్నారు.

## మృతురాలి కుటుంబానికి భాస్కర్ సాయం

రాజపేట, ఆగస్టు 10 ప్రభాతవార్త



ర్తాజపేట మండలం కుర్రారం గ్రామంలో ఇటీవల తడక సులోచన అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం కుటుంబానికి బీఆర్ఎస్ నాయకులు బొడ్డు భాస్కర్ 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు, ఈ కార్యక్రమంలో రేకులపల్లి మల్లారెడ్డి , జూకంటి యాదయ్య , ఎడ్ల ఉపేందర్ రెడ్డి , రాపోలు మల్లారెడ్డి , ఉట్కూరి సోములు , మేడి యాదయ్య , నంద మల్లేశం , ఎర్రగుంట యాదయ్య , గడ్డం దయాకర్ , వల్లూరి మహేందర్ , వడ్లూరి నొం చారి , మేడి తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ తాటి పెల్లి గ్రామంలో 27 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి ఇటీవల 6 లక్షలతో వేసిన త్రాగునీటి పైప్లైన్ ను ప్రారంభించి గ్రామంలో నూతనంగా నిర్మించనున్న శివాలయం నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అనంతరం తిప్పన్న పెట్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి 20 లక్షలతో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కార్యక్రమం లో భాగంగా నిర్మించిన పల్లె దవాఖాన ను ప్రారంభించి ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 50 లక్షలతో వేయనున్న రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల తిప్పన్న పెట్ కు 16 కోట్ల తో బ్లాక్ స్పాట్ రోడ్డు మంజూరు చేయటం జరిగిందని గ్రామంలో లేఅవుట్ ప్రకారం నిర్మాణాలు చేపట్టాలన్నారుముఖ్యమంత్రి సహకారం అందరూ మంత్రుల అధికారుల సహకారం తో జగిత్యాల అభివృద్ధి సాధ్యమైందని తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు దామోదర్ రావు ఎల్లారెడ్డి,బాల ముకుందం,నక్కల రవీందర్ రెడ్డి రౌతు గంగాధర్ ములసపు లక్ష్మీ ్ర మహేష్ నాదెం శంకర్ బక్కశెట్టి అంజన్న బోలీశెట్టి గంగారెడ్డి నీరటిగంగారెడ్డి ఎమ్మార్వో శ్రీనివాస్ డి ఈ లు మిలింద్ రామారావు ఎంపీఓ రవి బాబు ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీనివాస్ ఏఈ విజయ్ మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు గ్రామస్తులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

# బీర్పూర్ మండలంలో ఫేక్ అటెండెన్స్తో కార్యదర్శి సస్పెండ్

## -రెండు గ్రామాల్లో విధులు నిర్వహిస్తున్న కార్యదర్శి

బీర్పూర్ ప్రభాతవార్త:

జిల్లాలో ఇటీవల వరుసగా కార్యదర్శుల హాజరుల విషయంలో జరుగుతున్న తప్పిదాలను గుర్తిస్తూ కలెక్టర్ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేస్తున్న సంగతి తెలిసిందే. అదేవిధంగా బీర్ పూర్ మండలంలో కోల్వాయి గ్రామానికి ఇన్చార్జ్ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్న రాణి ఫేక్ అటెండెన్స్ నమోదు చేశారని గుర్తించి శుక్రవారం రోజు కలెక్టర్ ద్వారా సస్పెండ్ ఉత్తర్వులు జారీ అయినట్టు ఎంపీడీవో భీమేష్ తెలియజేశారు. ఇంచార్జ్ బాధ్యతలతో కార్యదర్శులకు అటెండెన్స్ తిప్పలు.. ప్రభుత్వం కార్యదర్శుల హాజరుకు సంబంధించి ఆప్ లో హాజరు నమోదు వివరాలను కఠిన నియమాల మధ్య పరిశీలిస్తున్న నేపథ్యంలో ఇన్చార్జ్ కార్యదర్శులకు కష్టకాలం వచ్చిందని కార్యదర్శులు వాపోతున్నారు. కార్యదర్శులు సరైన సమయానికి డ్యూటీకి వచ్చినప్పటికీ వారు ఒక గ్రామ పంచాయతీలో హాజరును కరెక్టుగా నమోదు చేయగలుగుతున్నారని తెలుపుతున్నారు. మరోచోట ఇన్చార్జిగా ఉన్న గ్రామంలో హాజరు నమోదు చేయడం చాలా ఇబ్బందికరంగా మారుతుందని ఒకేసారి రెండు చోట్ల హాజరు నమోదు చేసుకోలేకపోతున్నామని, డ్యూటీకి హాజరైనప్పటికీ ఒకచోట సరైన హాజరు వేసి మరోచోట హాజరు సరిగా నమోదు చేయకపోవడం వలన ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు వస్తున్నాయని తెలుపుతున్నారు. కోల్వాయి గ్రామ ఇంచార్జ్ కార్యదర్శి విషయంలోనూ ఇలానే జరిగిందని రాణి రేకులపల్లి కార్యదర్శి గా బాధ్యతలు నిర్వహిస్తుండగా ఇన్చార్జిగా కోల్వాయి బాధ్యతలు ఇవ్వడం ఒకేసారి రెండు గ్రామాల్లో హాజరు నమోదు చేసుకో లేకపోవడం వలన ఇబ్బందులు ఎదురైనట్టు తెలుపుతున్నారు. కార్యదర్శి సస్పెండ్ గురించి ఎంపీడీవో వివరాలు తెలుపుతూ కార్యదర్శి రెండు గ్రామాలలో విధులను నిర్వహించుచున్నారని రెండు గ్రామాల బాధ్యత ఒకరే చూస్తున్నారని తెలిపారు. ఫేక్ అటెండెన్స్ నమోదు చేయడానికి గల కారణాలను విచారిస్తున్నమని తెలిపారు.

# ఇంటింటా శ్రావణ మాస లలిత సహస్రనామ పారాయణం

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



జిల్లా కేంద్రం అరవింద నగర్ లోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం వారి శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా ఈరోజు ముక్క శ్రీనివాస్, లత,గార్ల గృహంలో వైభవంగా, సామూహిక శ్రీ లలిత సహస్రనామ పారాయణం, ఘనంగా జరిగింది భక్తులు, మాతలు భజన లు చెప్పడానికి, అధిక సంఖ్యలో ముందుకు వచ్చారని,ఈ కార్యక్రమంలో పాల్గొన్నరు ఈనాటి కార్యక్రమంలో ఆలయ కార్యవర్గ సభ్యులు, భక్తులు, మాతలు,సామాజిక కార్యకర్త త వు టు రామచంద్రం తదితరులు పాల్గొన్నారు

# అభి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్లు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పావని కంటి ఆసుపత్రి మరియు ఆపి,రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో ఆదివారం జగిత్యాల నియోజకవర్గానికి చెందిన నిరుపేదలు 13 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ .అనంతరం ఉచిత కంటి అద్దాలు,మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డా.విజయ్,జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు టివి సూర్యం,మాజీ వైస్ ఎంపీపీ సొల్లు సురేందర్,నాయకులు సత్తి రెడ్డి,ఆసుపత్రిసిబ్బంది,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి మానుకోట ఎంపి పరామర్శ

*గూడూరు, ఆగస్టు 10, ప్రభాతవార్త*

మండలంలోని రాములుతండాకు చెందిన వ్యవసాయశాఖ ఉన్నతాధికారి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనావత్ రాధ భర్త వీరునాయక్ మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా మహబూబాబాద్ ఎంపి పోరిక బలరాంనాయక్ ఆదిఆయన వెంట కాంగ్రెస్నాయకులు కత్తి స్వామి, రమేష్నాయక్, యాకుబ్పాషా, అమరేందర్రెడ్డి తదితరులు ఉన్నారు.

# తదియ పర్వదినం పురస్కరించుకొని ప్రత్యేక పల్లకి సేవ

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



శ్రావణ మాసం, శుక్ల పక్షం, పాడ్యమి పర్వదినం సందర్భంగా పట్టణంలో శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ కార్యక్రమం నిర్వహించారు సూర్య భగవానుని విశిష్టత :ఆదివారం – సూర్య భగవానుని ప్రత్యేక దినంఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు నిన్న సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది.తదియ పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. యిట్టి కార్యక్రమములో ఫౌండర్ ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, ఆర్గనైసింగ్ సెక్రటరీ వోడ్నాల శ్రీనివాస, ధర్మకర్తలు భారతాల రాజసాగర్, పెద్ది శ్రీనివాస్ మరియు ఉమాపతి,భాశెట్టి హరీష్, నూనె చక్రపాని, సత్యనారాయణ, రాజు, సాయి కృష్ణ, భాగ్య లక్షి ్ర, సతీష్, సునీత,జనార్ధన్ అర్చకులు విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంక్షేమశాఖ ద్వారా మంజూరైన చెక్కును అందజేసిన ఎమ్మెల్యే

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ అంతర్గం గ్రామానికి చెందిన దివ్యాంగుడు



అల్లెపు నరేష్ కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జగిత్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ ద్వారా మంజూరైన 50వేల రూపాయలు విలువగల చెక్కును జగిత్యాల క్యాంపు కార్యాలయంలో నరేష్ కు అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ వెంట నాయకులు నక్కల రవీందర్ రెడ్డి,శ్రీనివాస్, రాజేశ్వర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# మొక్కల సంరక్షణ మనందరి బాధ్యత

## ¿ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి ¿ ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

మొక్కల సంరక్షణ మనందరి బాధ్యత అని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణంలో టౌన్ హాల్ వద్ద వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆదివారం మొక్కలు నాటిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం , ఏఓ శ్రీనివాస్ ,డా.శశి కాంత్ రెడ్డి,బాలే శంకర్,మాజీ కౌన్సిలర్లు ,మెప్మా సిబ్బంది,పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# చేయూత పెన్షన్ దారుల పెన్షన్ల పెంపుకై మందకృష్ణ మాదిగ రాక

*తిరుమలగిరి ఆగస్టు 10 ప్రభాతవార్త.*

తిరుమలగిరి మండల పరిధిలోని తొండ ,మామిడాల ,వెలిశాల తిరుమలగిరి, మాలిపురం, గ్రామాలలో వికలాంగుల హక్కుల పోరాట సమితి వేముల వెంకన్న అధ్యక్షతన గ్రామసభ నిర్వహించడం జరిగింది ఈ సభకు ముఖ్య అతిధులుగా మహాజన సోషలిస్టు పార్టీ(లీలీశి)జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న మాదిగ హాజరై మాట్లాడుతూ ఈ సమాజంలో పేద వర్గాలకు ఎమ్మార్పీఎస్ ఉద్యమం అండగా నిలబడుతూ మానవతా ఉద్యమాల పితామహుడు మందకృష్ణ మాదిగ సారధ్యంలో 75 రూపాయల పెన్షన్ నుంచి నేటి 4000 వరకు పెన్షన్ పెరిగే విధంగా ఉద్యమించామని అదేవిధంగా ప్రస్తుత ప్రభుత్వం రేవంత్ సర్కార్ చేయూత పెన్షన్ దారులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని గత 20 నెలలుగా పెన్షన్దారులకు అన్యాయం జరుగుతుందని అన్నారు .వృద్ధుల వితంతుల ఒంటరి మహిళలకు 4000 రూపాయల వికలాంగులకు 6000 రూపాయలు పెన్షన్ కండరాల క్షణాలతో బాధపడే వికలాంగులకు 15 వేల రూపాయలు పెన్షన్ పెరిగే వరకు వృద్ధుల వితంతుల వికలాంగులకు ఒంటరి మహిళలకు అండగా ఉంటామని అందుకు భవిష్యత్తు కార్యచరణ నేడు



తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో లక్ష్మీ ృ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో వృద్ధుల వితంతువుల చేయూత పెన్షన్దారుల వికలాంగుల నియోజకవర్గ సన్నాహక మహాగర్జన సదస్సుకు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి చేయూత పెన్షన్ దారులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు సిహెచ్ వెంకటేశ్వర్లు ,వెంకటమ్మ ,రాధ, ఎల్లయ్య యాదవ్ రావుల మల్లేష్ మతి లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## -రోడ్డుమీద పారుతున్న మురికి నీరు
## -జిల్లాలోనే అభివృద్ధి నోచుకోని మండలం

ప్రభాత వార్త కొనరావుపేట:

పాలకులు,ప్రభుత్వాలు మారిన కోనరావుపేట మండల కేంద్రం మారడం లేదు మండల కేంద్రంలోని బస్టాండ్ నుండి గాంధీనగర్ వరకు ఇరుకు రోడ్డు శీతలవస్తులు సీసీ రోడ్డుపై పారుతున్న మురికి నీరు పట్టించుకునే వారు రోడ్డుపై తట్టెడు మట్టి కూడా పోయలేదు ఇండ్లలోని మురికి నీరు రోడ్డు మీద పారడమే కాకుండా ప్రధాన రహదారి సిసి రోడ్డు గుంతల మయంగా మారింది. ప్రధాని రహదారి వెంట డ్రైనేజీలు లేకపోవడంతో ఇండ్లు మురికి నీరు అంతా రోడ్డుమీదికి వద్దిలేయడంతో రోడ్ అంతా బురద మయంగా మారి ఈగలు దోమలు ఎక్కువ ఎక్కువ కావడమే కాకుండా దుర్గంధం వెద వెదజల్లుతుంది. వెంటనే ప్రభుత్వం రోడ్డు వెడల్పు కార్యక్రమం చేపట్టి డ్రైనేజీలు ఏర్పాటు చేసి మండల కేంద్రాన్ని అభివృద్ధి చేయాలని గ్రామస్తులు ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్ ను కోరారు

# మండల కేంద్రంలో శీతలావస్థలో సీసీ రోడ్డు.. ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు

లేరని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గత ప్రభుత్వం ఎన్నికల ముందు మండల కేంద్రాన్ని అభివృద్ధి చేస్తానని హామీ ఇస్తున్నారు గెలిచినాక హామీలు మర్చిపోతున్నారు కానీ ఇప్పటివరకు ఏ నాయకుడు కూడా మండల కేంద్రం ని అభివృద్ధి చేయడం లేదు గత కొన్ని సంవత్సరాల క్రితం వేసిన సి సి రోడ్డు అప్పటి నుండి ఇప్పటివరకు



# బిసిల పట్ల కేంద్రానికి చిత్తశుద్ధి ఉంటే 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి

## -సిపిఐఎం పెద్దపల్లి మండల కార్యదర్శి కల్లెపల్లి అశోక్
## -పెద్దపల్లిలో ప్లకార్డులతో సిపిఐఎం నేతల నిరసన

పెద్దపల్లి, ప్రభాతవార్త:



బిసిల పట్ల కేంద్రానికి చిత్తశుద్ధి ఉంటే 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని సిపిఐఎం పెద్దపల్లి మండల కార్యదర్శి కల్లెపల్లి అశోక్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి కేంద్రప్రభుత్వం పార్లమెంటులో చట్టం తీసుకురావాలని, 9వ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేస్తూ పెద్దపల్లిలోని అంబేద్కర్ విగ్రహం ముందు ఆదివారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం 42శాతం రిజర్వేషన్ అమలు శాసనసభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపితే బీజేపీ ప్రభుత్వం బిసి రిజర్వేషన్లతో ఆడుకుంటుందని, ఇది సామాజిక న్యాయానికి వ్యతిరేకం తెలంగాణలో బిసి రిజర్వేషన్ ఆడుకుంటున్న బీజేపీ, కానీ బిజెపి పాలిత రాష్ట్రాలైన గుజరాత్, యుపి, ఇతర రాష్ట్రాల్లో మైనార్టీలకు బిసి రిజర్వేషన్లు అమలు చేస్తూ, తెలంగాణలో దానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నదని అన్నారు. ముస్లిముల్లో దూదేకుల, తదితర అట్టడుగు తరగతుల వారున్నారని, వెనుకబడినవారు కాబట్టే వారికి రిజర్వేషన్లు అమలు చేస్తున్నారని, మతం ఆధారంగా రిజర్వేషన్లు కాదన్న విషయాన్ని మండల్ కమిషన్ కూడా చెప్పిందని, బిసిల రిజర్వేషన్లకు వ్యతిరేకంగా జరుగుతున్న కుట్ర ఇదని, ఇప్పటికైనా బిజెపి ఆ పద్ధతులను ఉపసంహరించుకొని, రాష్ట్రంలో బిసిలకు రిజర్వేషన్లు అమలు జరిగేలా, కేంద్రంలో చట్టం చేయాలన్నారు. బిజెపి కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరి వీడనాడి బీసీ రిజర్వేషన్లు అమలుకై పార్లమెంట్లో చట్టం చేయకపోతే సిపిఎం పార్టీ కలిసొచ్చే శక్తులన్నిటిని కూడా కలుపుకొని బీసీ రిజర్వేషన్ల సాధనకై దేశవ్యాప్త ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం జిల్లా కమిటీ సభ్యులు సిపెల్లి రవీందర్, నాయకులు జిల్లాల ప్రశాంత్, మోదుంపల్లి శ్రవణ్, కుమ్మరి నవీన్, అజయ్, రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# లక్కారంలో బోనాల వేడుకలు

*చౌటుప్పల్, ఆగస్టు 10 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని లక్కారంలోని 8వ వార్డులో ఆదివారం బోనాల మహోత్సవ వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళలు ప్రత్యేకంగా తయారు చేసిన బోనాలను డప్పు చప్పుల్ల మధ్య ఊరేగింపు నిర్వహించి దేవతామూర్తులకు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఊరేగింపులో ప్రత్యేక వేషదారణలతో నిర్వ:హించడం ప్రత్యేక ఆకర్శిణగా నిల్చింది. వేడుకల్లో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కంచకుంట్ల రాంరెడ్డితో పాటు గ్రామ ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తదితరులున్నారు.



# ఆత్మహత్యకు యత్నించిన కానిస్టేబుల్ చికిత్స పొందుతూ మృతి

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ఆత్మహత్యకు యత్నించిన పెద్దపల్లి డిసిపి కార్యాలయంలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న 2013 బ్యాచ్‌కు చెందిన కామారపు అనిల్ చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. కరీంనగర్ సుభాష్ నగర్‌కు చెందిన కానిస్టేబుల్ అనిల్ గత వారం రోజుల క్రితం గడ్డి మందు సేవించి ఆత్మహత్యకు యత్నించాడు. దీంతో అతన్ని కుటుంబ సభ్యులు



హైదరాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అనిల్ ఆరోగ్య పరిస్థితి విషమించి ఆదివారం మృతి చెందాడు. బంధువులు, స్నేహితులు తెలిపిన వివరాల ప్రకారం అనిల్ సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించి, 317 జీవోలో పెద్దపల్లి డిసిపి ఆఫీస్‌కు ఆటాచ్ అయ్యారు. అనిల్ తన స్నేహితులకు కొంత మందికి అప్పులు ఇప్పించగా, వాటిని అతని స్నేహితులు తిరిగి చెల్లించకపోవడంతో అప్పులు ఇచ్చిన వారు అనిల్ డబ్బులు చెల్లించాలని ఒత్తిడి చేయడంతో మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డట్లు తెలిపారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ

గొల్లపల్లి, ప్రభాతవార్త :

మండలంలోని గోవిందు పల్లి గ్రామానికి చెందిన పారిశుద్ధ కార్మికుడు లింగంపల్లి యాదగిరి శనివారం అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. తక్షణ



సహాయం కింద కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. వెంట మాజీ సర్పంచ్ రేవెల్ల సత్యనారాయణ గౌడ్, చిర దిలీప్, రఘుపతి రెడ్డి లు పాల్గొన్నారు.

# లక్ష్మీనారాయణ మృతి బాధాకరం

*మోతె.. ఆగస్టు 10 ప్రభాత వార్త.*

గ్రామపంచాయితీ మల్టీ పర్పస్ వర్కర్ లక్ష్మీ ృనారాయణ మృతి బాధాకరమని గ్రామపంచాయితీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యాక్షుడు నెమ్మది వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం రావిపహాడ్ గ్రామంలో పని చేస్తున్న గ్రామపంచాయితీ వర్కర్ లక్ష్మీ ృనారాయణ గుండె సంబంధిత వ్యాధిలో ఖమ్మం ప్రవేటు ఆస్పత్రిలో మృతి చెందారు. ఆయన మృత దేహంపై సీఐటీయూ జెండా కప్పి శ్రద్ధంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మీ ృ నారాయణకు పది సంవత్సరాల లోపు వయస్సు గల ముగ్గురు ఆడపిల్లలు ఉన్నరని, లక్ష్మీ ృనారాయణ కుటుంబానికి 10 లక్షల ఎక్స్రేషియా. 50 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని. ప్రతి కార్మికుడికి కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి అన్నారు. భార్య కు ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం లక్ష్మీ ృనారాయణ దాహన సంస్కారాలకు ఎంపీడీవో ఆంజనేయులు రూ. 10,000 ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు రాంబాబు, ధనియాకుల శ్రీను, చిట్యాల రవీంద్ర, దోసపాటి శీను , వెలుగు మధు,తదితరులు పాల్గొన్నారు



# మేడ్చల్ లో జరిగే సీపీఐ రాష్ట్ర 4వ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



సీపీఐ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ కడారి రాములు ఆధ్వర్యంలో మేడ్చల్‌లో జరగనున్న సీపీఐ రాష్ట్ర 4వ మహాసభ పోస్టర్‌ను ఆదివారం వేములవాడలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కడారి రాములు మాట్లాడుతూ, దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రైతులపై నల్ల చట్టాలను అమలు చేస్తోందని, వాటిని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. 44 కార్మిక చట్టాల నుండి 29 చట్టాలను 4 కోడ్‌లుగా విభజించి, కార్మికుల కనీస వేతనాలు, సమ్మె హక్కులను తొలగించే ప్రయత్నం జరుగుతోందని పేర్కొన్నారు. 12-13 గంటల పనివేళలను రద్దు చేసి, 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని, శ్రమకు తగ్గ వేతనాలు చెల్లించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని ఉద్దేశించి, ఆసరా పెన్షన్ పెంపు హామీ అమలు చేయాలని, పావలా వడ్డీ రుణాలు, రేషన్ కార్డులు, అర్హులైన పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, ఇందిరమ్మ ఇల్లు నిర్మాణదారులకు 5 లక్షలు అందజేయాలని కోరారు. అలాగే 60 ఏళ్లు నిండిన వారికి పెన్షన్ ఇవ్వాలని, వేములవాడ తిప్పాపురం, ఎల్లమ్మ, నాంపల్లి పల్లగుట్ట, మర్రిపెల్లి ప్రాంతాల్లోని ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ రైతుల భూములను బ్లాక్‌లిస్ట్ నుండి తొలగించి వారికే ఇవ్వాలని డిమాండ్ చేశారు. వేములవాడ రోడ్ వెడల్పు కార్యక్రమం మంచిదే అయినా, తవ్విన మట్టిని తొలగించకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, వీధి దీపాల లేమితో మహిళలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో సీపీఐ పార్టీ ఎంపీటీసీ, జెడ్పిటిసి, సర్పంచ్, వార్డ్ మెంబర్, కౌన్సిలర్ స్థానాల్లో పోటీ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ సిపిఐ కార్యదర్శి ఎల్ల దేవరాజు నాయకులు గాజుల పోశెట్టి, కోరేపు క్రాంతి, కోరేపు శ్రీను, పెంట శ్రీను, తాటికార్ల ఎల్లయ్య, పెంట లింగం, విక్రమ్ తదితర సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతులను నొక్కేస్తున్న కాంగ్రెస్ నాయకులు

### -రైతును రాజును చేసిన పార్టీ బిఆర్ఎస్
### -బీఆర్ఎస్ నాయకులు ఆరోపిస్తు ప్రెస్ మీట్

రుద్రంగి ప్రభాత వార్త:

ప్రశ్నించే గొంతులను నొక్కేస్తున్న కాంగ్రెస్ నాయకులు. రైతును రాజును చేసిన పార్టీ బిఆర్ఎస్, పార్టీ మండల అధ్యక్షుడు దెగావత్ తిరుపతి ఆధ్వర్యంలో ప్రెస్ మీట్. యూరియా బస్తాలు మాకు అందడం లేదంటూ రైతులు మీడియా ముఖంగా ఖండిస్తే.. రైతులను, వార్త కవర్ చేసిన మీడియా ప్రతినిధుల గొంతు నొక్కేస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ నాయకులు విమర్శించారు. ఈ సందర్భముగా రుద్రంగి మండలకేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ నాయకులు వారి నాయకుని మెప్పుకోసమే పనిచేస్తున్నారని, యూరియా అందుబాటులో ఉంటే రాత్రి వరకు రైతులు ఎందుకు పడిగాపులు కాస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేసారు. అపెరల్ పార్క్ లోని గోదాంలో యూరియా నిలువ ఉందని కాంగ్రెస్ నాయకులు అనడం విడ్డూరంగా ఉందని, అక్కడ ఉంటే ఏమి లాభమని, రైతులకు అందుబాటులో లేని యూరియా ఎక్కడ ఉంటే ఏందని, కేవలం రైతులను ఇబ్బంది పాలు చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అన్నారు. ప్రజాపాలన అని



చెప్పుకునే అర్హత కాంగ్రెస్ నాయకులకు లేదన్నారు. కేసిఆర్ ప్రభుత్వం ఉన్నపుడు ఫోన్ చేస్తే యూరియా బస్తాలు ఇంటికాడ వేసేవారని అన్న మహిళా రైతు మాటలు వాస్తవమని, ఇది జీర్ణించుకోని కాంగ్రెస్ నాయకులు ఆ మహిళా రైతును బెందిరించి వారికి అనుకూలంగా మట్లాడించుకున్నది వాస్తవం కాదా అని నిలదీసారు. కాంగ్రెస్ పార్టీ ఓ నియంతల వ్యవహరిస్తుందని మండిపడ్డారు. ఇప్పటికైన రైతులకు అవసరమైన యూరియాను సకాలంలో అందించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్, నాయకులు గంగం మహేష్, చెప్యాల గణేష్, మంచే రాజేశం, కంటే రెడ్డి, కాదాసు లక్ష్మన్, ఉప్పులూటి గణేష్, గెంటే ప్రశాంత్, నాగులపెల్లి రవీందర్, అల్లూరి గంగారెడ్డి, ఎల్లాల గంగారెడ్డి, దయ్యాల పెద్దులు, సింగారపు గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలో బిజెపి జెండా ఎగర వేస్తాం

### బిజెపి పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

పట్టణంలోని వాడవాడలో బిజెపి జెండా ఎగరవేస్తామని బిజెపి పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్ అన్నారు. ఆదివారం పట్టణంలోని 23 వ వార్డు అంబికానగర్ లో బిజెపి జెండాను పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్ ఆవిష్కరించారు . ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేసేలా పనిచేయాలని అన్నారుతదితరులు పాల్గొన్నారు.

## మిత్రురాలు కుటుంబానికి అండగా నిలిచిన పూర్వ విద్యార్థులు

రుద్రంగి ప్రభాతవార్త:



రుద్రంగి మండల కేంద్రానికి చెందిన దాసరి భూమేష్ (38)అనే యువకుడు గత 30 రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందాడు. మృతుడు భూమేష్ కు భార్య ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. కుటుంబ పెద్దను కోల్పోవడంతోవారు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొటున్నారు. భూమేష్ ది నిరుపేద కుటుంబం కావడం, ఇంటి పెద్ద దిక్కును కోల్పోవడంతో అతని కుటుంబం దిక్కుతోచని స్థితిలోకి వెళ్లిపోయింది. ఈ విషయం తెలుసు కున్న 2007-2008 పదోతరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు భూమేష్ కుటుంబానికి 52000/- ఫిక్స్ డిపాజిట్ బాండ్ పేపర్, 5000/-నగదు నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ. మా స్నేహితురాలు అయిన దాసరి శ్రీవాణికి మునుముందు ఏ ఆపద వచ్చిన ఆదుకుంటామని భరోసా ఇవ్వడం జరిగినది. దాతలు ముందుకు వచ్చి భూమేష్ కుటుంబానికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాజుల శ్రీకాంత్, నరిగే విజయ్ కుమార్, పడాల నరేష్, ఆకుల మల్లేష్, ఆకుల మహేష్, సిరిపురం శ్రీకాంత్, అల్వాల ప్రవీణ్, సింగారపు నవీన్, ఆకుల రాజు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన ప్రభుత్వ విప్

### - గూడు లేని ఆ కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరీకి హామీ

వేములవాడ, ప్రభాతవార్త.



నిరుపేద కుటుంబానికి వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అండగా నిలిచారు. వేములవాడ పట్టణంలోని 17వ వార్డుకు చెందిన పల్లపు శారద పూరి గుడిసెలో నివసిస్తుండగా, ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారి ఇంటికి వెళ్లి గుడిసెను పరిశీలించారు. గూడు లేని ఆ కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరీకి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆ నిరుపేద కుటుంబం మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కృషితో వారం రోజుల్లోనే రేషన్ కార్డులు ఇప్పింయడం జరిగిందని, కాగా త్వరలోపు తమకు ఇందిరమ్మ ఇళ్లు ఇప్పిస్తానని ప్రభుత్వ విప్ హామీ ఇచ్చారని, పల్లపు శారద కుటుంబం ఆనందం వ్యక్తం చేసింది.

## అగ్రహారం పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్స్

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

అగ్రహారం పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్ ద్వారా ప్రవేశం పొందుటకు ఈనెల 11 సోమవారం చివరి అవకాశం కల్పిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారుకళాశాలలో డిప్లమా ( సివిల్ ఇంజనీరింగ్ ) డిప్లమా (మెకానికల్ ఇంజనీరింగ్ ) మరియు డిప్లమా టెక్స్టైల్ టెక్నాలజీ (ఫ్యాషన్ టెక్నాలజీ స్పెషలైజేషన్ తో) లో కొన్ని సీట్లు అందుబాటులో ఉన్నాయని ఈ అవకాశాన్ని ఆసక్తి గల విద్యార్థులు ఉపయోగించుకోగలరని కళాశాల ప్రిన్సిపాల్ కోరారు. అడ్మిషన్ పొందుటకు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు మరియు 6000 ఫీజుతీసుకొని సోమవారం సాయంత్రం నాలుగు గంటల లోపుకళాశాలలో సంప్రదించాలని, మరిన్ని వివరములకు ఫోన్ నెంబర్ 9912342024 లో తెలుసుకోవచ్చని తెలిపారు

## బాధిత కుటుంబాలను పరామర్శించిన చల్మెడ

చందుర్తి, ఆగస్టు10: ప్రభాతవార్త:

ఇటీవల గ్రానైట్ క్వారీలో ప్రమాదవశాత్తు మృతి చెందిన చందుర్తి మండల కేంద్రానికి చెందిన దికొండ రాజు, అలాగే మూడపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు కట్కూరి ఏలియా తండ్రి దేవయ్య అనారోగ్యం బారినపడి మృతి చెందగా బాధిత కుటుంబాలను ఆదివారం బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీ నరసింహారావు పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రభాకర్ రావు, మాజీ సర్పంచులు సంటి బాబురావు, చిలుక అంజిబాబు, దుమ్ము ఆనంద్, గంధ్ర లక్ష్మణ్ రావు



## నాంపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో అనువంశిక అర్చక కుటుంబాల ప్రత్యేక పూజలు

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



శ్రావణ మాసం సందర్భంగా నాంపల్లి లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో వేములవాడ అను వంశిక అర్చక కుటుంబాల మహిళలు, గొప్పన్నగారి మాధవి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజల తో పాటుగా భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి శ్రావణ మాసంలో వేములవాడ అనువంశిక అర్చక కుటుంబాల తో ఇలాంటి కార్యక్రమాలను చేపడు తున్నట్లు మాధవి తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## రాజన్న చెంత భక్తుల రద్దీ...

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి చెంత భక్తుల రద్దీ నెలకొంది. శ్రావణ మాసం ఆదివారం కావడంతో భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీతో క్యూలైన్లన్నీ నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 3గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని కోడె మొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కళ్యాణాలు, సత్యనారాయణ వ్రతాలులో పాల్గొన్నారు. 40వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.


# బదిలీ నిండు ప్రాణం బలి

**ప్రభుత్వ ఉద్యోగికి అందని ఐదు నెలలు వేతనం**
**మొరపెట్టుకున్నా కనుకరించని అధికారులు**
**వేతనాల చెల్లింపులకు సస్సేమిరా..**
**తీవ్ర మనస్థాపంతో కుంగి కుశించిన బాదిత ఉద్యోగి**
**కడ్నీ సమస్యతో సతమతం**
**ఒంటి మీది ఆభరణాలను తకట్టు**
**ఐయినా చికిత్స పొందుతూ నిన్న రాత్రి మృతి**
**బాదిత కుటుంబంలో విషాదం**

ప్రభాతవార్త - భువనగిరి



ఇద్దరు ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారుల మధ్య వచ్చిన పట్టువిడుపులతో ఓ ప్రభుత్వ ఉద్యోగిని బలితీసుకున్నాయి. బదిలీ తిరకాసులో సాంకేతిక కారణాలు చూపుతూ పే అండ్ ఎకౌంట్స్ నిర్వాహకులు వేతనాలు చెల్లింపులకు కొర్రీలు వేయడంతో మనస్థాపానికి గురయ్యారు ఆ ఉద్యోగి. ఇటు వేతనం అందక, అటు మెరుగైన చికిత్సకు చేతుల్లో డబ్బులు లేక సకాలంలో వైద్య సేవలు పొందలేక ఆ ఉద్యోగి అస్వస్తతకు గురై అకాల మరణం పొందారు. దీంతో ఆ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. తన భర్త మరణానికి ఎవ్వరు అడ్డూ అంటూ కన్నీళ్ల పర్వతం మధ్య రోదిస్తున్న శోకసంద్రం ప్రశ్నలకు సమాదానం దొరకని పరిస్థితి. ఇదిలా ఉంటే గత ఐదు మాసాల క్రితం రామన్నపేట తహాశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహాశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న శివ గణేష్ కుమార్‌ను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని భూ సేకరణ విభాగానికి బదిలీ చేశారు. నాటి నుంచి నేటి వరకు వేతనాలు అందక తనువు చాలించిన డిప్యూటీ తహాశీల్దార్ ఘటన తోటి ఉద్యోగుల్లో చర్చనీయాంశంగా మారింది. గతంలో ఈ ఇవహారంపై బాదితుల పక్షాన వార్త దినపత్రిలో 2025, మే 13న బదిలీ పొరపాటు.. వేతన గ్రహపాటు అనే శిర్షికతో ప్రత్యేక కథనాన్ని ప్రచురణ చేసింది. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ బదిలీ అయిన ఉద్యోగులకు సకాలంలో వేతనాలను చెల్లించేలా వర్క్స్ అండ్ ప్రాజెక్టు ఫైనాన్స్ విభాగానికి చెందిన రాష్ట్ర డైరెక్టర్‌కు జూన్ 16, 2025న లిఖితపూర్వకంగా నివేధిక అందజేశారు. అయినా మ్చుచటగా మూడు మాసాలు గడుస్తున్నా సదరు ఉద్యోగికి వేతనాలు అందకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురై అనారోగ్యంకు గురయ్యారు. కిడ్నీ సంబంధిత వ్యాధి వేటాడటంతో ప్రైవేటు ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యం అందించడం కోసం చేతిలో చిల్లి గవ్వ లేక కుటుంబ







సభ్యులు నీమ్స్ ఆస్పత్రికి తరలించారు. భార్య ఒంటి మీద ఉన్న బంగారు ఆభరణాలను బోడుప్పల్‌లోని ఇండియన్ బ్యాంకులో 2025, మే-14న తాకట్టు పెట్టి రూ.5.30 లక్షల అప్పును తీసుకుని వైద్య సేవలు అందించే ప్రయత్నం చేసినా పరిస్థితి కుదుట పడలేదు. తనయొక్క మనోధనను అర్ధం చేసుకుని బకాయి వేతనాలను చెల్లించాలని నేరుగా ప్రజావాణిలో విన్నపించుకోవడంతో జిల్లా కలెక్టర్ జులై 8న మరోమారు భూ పరిపాలన ప్రధాన కమీషనర్‌కు ప్రత్యేక నివేధిక అందించినా సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మిగిలిపోయింది. దీంతో మెరుగైన వైద్య సేవలు అందించడానికి డబ్బులు లేక కుటుంబ సభ్యులు డిప్యూటీ తశీహల్దార్‌ను నెలలో మూడు సార్లు నీమ్స్ ఆస్పత్రిలోనే డయాలసిస్ చేయిస్తూ నెట్టుకొస్తున్నారు. ప్రతి సారి డయాలసిస్‌కు వెళ్లిన సమయంలో సుమారుగా రూ.10 వేలు వెచ్చించాల్సి వస్తుండటంతో మనస్థాపానికి గురైన శివ గణేష్ కుమార్ శనివారం రాత్రి తీవ్ర మనోవేధనకు లోనై తీవ్ర అస్వస్థతతకు గురై మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పెండిగ్ వేతనాలు అందకనే నా భర్తను కోల్పోయా : మృతుని భార్య అనితపెండింగ్ వేతనాలను చెల్లించడంలో జాప్యం జరిగినందునే మెరుగైన వైద్య సేవలు అందించలేక నా భర్తను కొల్పోయానని శివగణేష్ కుమార్ భార్య అనిత ఆవేధన వ్యక్తం చేశారు. నిత్యం ఇరుగు.. పొరుగు వారి వద్ద నుంచి చేతి బదుల్లు తెచ్చుకుని వైద్య సేవలు పొందుతున్నా కనికరం చూపకపోవడంతో చివరకు ఒంటి మీద ఉన్న బంగారు ఆభరణాలను తాకట్టుపెట్టి భర్తను కాపాడుకోవడానికి ప్రయత్నం చేసినా చివరకు ఫలితం లేకుండా పోయిందని బోరున విలపించారు.

## రైతు భీమా కోరకు దరఖాస్తు చేసుకోవాలి




..మోతె ఆగస్టు 10 ప్రభాత వార్త..

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భీమా పథకం కోరకు రైతులు ధరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని అరుణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2025 26 భీమా సంవత్సరానికి సంబందించిన జూన్ 5 వరకు భూ భారతిలో డిజిటల్ సంతకం అయిన రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. 18 నుంచి 59 ఏళ్ల వయసులో ఉన్న రైతు బీమా అర్హత 14 ఆగస్టు 1966 నుండి 14 ఆగస్టు 2007 తేది మధ్యలో పుట్టిన రైతులు మాత్రమే దరఖాస్తు చేసుకవాలన్నారు. రైతు బీమా చేసుకోవడానికి కావాల్సిన పత్రాలు దరఖాస్తు పారం, రైతు ఆధార్ కార్డు, నామీని ఆధార్ కార్డు, రైతు పట్టాదారు పాస్ పుస్తకం లేదా 5 జాన్ 2025 తేదీ వరకు భూ భారతిలో డిజిటల్ పంతకం అయిన అన్లైన్ పేపర్ తీసుకోని ఈనెల 13వ తేదీ వరకు ఆయా క్లస్టర్ లో వ్యవసాయా విస్తరణ అధికారులకు సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కురుమ సంఘం ఆధ్వర్యంలో సాముహిక బోనాలు

మిర్యాలగూడ. ఆగస్టు 10 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణం లోని కురుమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం శ్రావణమాస బోనాలు సమర్పించారు. పట్టణం లోని రాజీవ్ చౌక్ నుంచి బంగారు గడ్డ బీరప్ప దేవాలయం వరకు కురుమ మహిళలు నెత్తిన బోనం ఎత్తగా సంప్రదాయ బేరి డప్పు చప్పుల్ల నడుమ పెద్ద సంఖ్యలో మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ప్రతీ ఏటా శ్రావణ మాసంలో సాముహిక వనభోజనాలు నిర్వహిస్తూ ఐక్యత చాటుతున్నట్లు నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మలకల రమేష్. తదితరులు పాల్గొన్నారు.

## పాన్ షాపుల్లో నిషేదిత గుట్యాల పట్టివేత

చౌటుప్పల్, ఆగస్టు 10 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండలంలో పోలీస్ ఇన్స్‌పెక్టర్ మన్మదకుమార్ ఆదేశాల మేరకు నమ్మదగిన సమాచారం మేరకు పోలీసు సిబ్బంది వెంకన్న, నరేష్‌లు పలు పాన్ షాపులపై ఆదివారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వీసు రోడ్డులోని మదీనా పాన్ షాపులో ప్రభుత్వం నిషేదించిన పాన్ మసాలాలు, సిగరేట్లను స్వాదీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో ప్యారిస్ సిగరేట్లు -8 ప్యాకెట్లు, పాన్ ఫ్లేవర్స్ - 3 ప్యాకెట్లు, డబుల్ ఆపిల్-10 ప్యాకెట్లు, కెవీ ఫ్లేవర్ - 4 ప్యాకెట్లు, నైట్ క్వీన్-4 ప్యాకెట్లు లభించాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాన్ షాపుల్లో నిషేదిత గుట్కాలు, సిగరేట్లను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. పట్టుబడిన ప్యాకెట్లను స్వాదీనం చేసుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నామని ఎస్ఐ రమేష్ తెలిపారు.